జాతీయ తెలుగు దినపత్రిక
# తెహెల్కా
ప్రతి వార్త సంచలనం

హైదరాబాద్, విజయవాడ | సంపుటి : 01 | సంచిక : 108 | సోమవారం ,25 మే, 2026 | పేజీలు : 8 | వెల : 2/-

## తనపై తప్పుడు ప్రచారం జరుగుతోంది

తెహెల్కా న్యూస్ :తనపై కొందరు కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.తనపై వచ్చిన బిగ్ టీవీ కథనాలపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పార్టీ తనను సరైన వ్యక్తిగా భావించినందుకే ఈ బాధ్యత అప్పగించిందని తెలిపారు.తన నాయకత్వంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి పూర్తి నమ్మకం 2




# జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ భీమా'



-పేదరికంపై కాంగ్రెస్ సమరం రాష్ట్రంలోని 1.15 కోట్ల కుటుంబాలకు రూ.5 లక్షల భీమా రక్షణ
-మహిళా సంఘాలకు రూ.లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు
-సన్న బియ్యం,ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లతో ప్రజా సంక్షేమమే లక్ష్యం
-ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

తెహెల్కా న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ, నిరుపేదల ముంగిటకే సంక్షేమ ఫలాలను చేరవేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టంగా ప్రకటించారు.రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కానుకగా జూన్ 2న రాష్ట్రవ్యాప్తంగా చారిత్రాత్మక 'ఇందిరమ్మ భీమా' పథకాన్ని ప్రారంభించబోతున్నట్లు ఆయన 2

## ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి

తెహెల్కా న్యూస్ : రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్,పొన్నం 2

## తెలంగాణలో మారుతున్న వాతావరణం...!




తెహెల్కా న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులు క్రమంగా మారుతున్నాయి.ఒకవైపు ఎండలు కొనసాగుతుండగా ..మరోవైపు నైరుతి రుతు పవనాలు చురుకుగా ముందుకు సాగుతున్నాయి. దీంతో రాబో యే మూడు రోజుల పాటు రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు, ఉరుములు, ఈదురు గాలులు నమోదయ్యే అవకాశ ముందని హైదరాబాద్ వాతావ రణ కేంద్రం వెల్లడించి ంది. వాతావరణ శాఖ తెలిపిన వివ రాల ప్రకారం..నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబి యా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం,నైరుతి,ఆగ్నేయ బంగాళాఖాతం,అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల వైపు మరింత ముందుకు సాగే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.ఇక మరోవైపు దక్షిణ బీహార్ పరిసర ప్రాంతాల నుంచి జార్ఖండ్,ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగు తోంది. ఇది సగటు సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అధికారులు2లో..

## రేవంత్‌కు మోదీ ఆఫర్..



భవిష్యత్తులో రేవంత్ పశ్చాత్తాపపడొచ్చు: ధర్మపురి అర్వింద్

-సువేందు అధికారి, షిండేకు ఇచ్చినట్టుగా రేవంత్ కు మోదీ ఆఫర్ ఇచ్చి ఉండొచ్చన్న అర్వింద్
-ఆఫర్ తిరస్కరించినందుకు భవిష్యత్తులో రేవంత్ పాశ్చాత్తాప పడొచ్చని వ్యాఖ్య
-భగీరథ్ పై పోక్సో కేసు వెనుక తన హస్తం ఉందన్న ప్రచారాన్ని ఖండించిన అర్వింద్

తెహెల్కా న్యూస్ : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆఫర్ ఇస్తే ఎవరూ కాదనలేరని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కూడా మోదీ ఒక ఛాన్స్ ఇచ్చారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ అన్నారు. గతంలో పశ్చిమ బెంగాల్‌లో సువేందు అధికారి, మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండేలకు ఇచ్చిన తరహాలోనే రేవంత్‌రెడ్డికి కూడా మోదీ ఆఫర్ ఇచ్చి ఉండవచ్చని, ఈ ప్రతిపాదనను తిరస్కరించినందుకు భవిష్యత్తులో రేవంత్ పశ్చాత్తాపపడాల్సి రావచ్చని 2

## రాష్ట్రంలో అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం



●తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం ●ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే నిర్ణయాలకు కేబినెట్ ఆమోదం ●రెండో విడత ఇందిరమ్మ ●ఇళ్ల మంజూరుకు కూడా కేబినెట్ గ్రీన్ సిగ్నల్!

తెహెల్కా న్యూస్ : తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, విద్య, గృహ నిర్మాణం, మౌలిక సదుపాయాలు, ఉపాధి అవకాశాలపై కీలక నిర్ణయాలతో రాష్ట్ర మంత్రివర్గం కీలక 2లో..

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు నిధులు కేటాయించిన రేవంత్ ప్రభుత్వం
రైతులను కాపాడాలని సీఎం రేవంత్ ఈ నిర్ణయం తీసుకున్నారన్న తుమ్మల
పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



తెహెల్కా న్యూస్ : తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం2లో..

## మాదాపూర్‌లో అర్ధరాత్రి సమయంలో బైకులు,కార్లతో హంగామా



-వీకెండ్ కావడంతో రోడ్లపై వేగంగాదూసుకెళ్తూ రేసింగ్!
-పోలీసులపై దూసుకువచ్చే ప్రయత్నం చేయగా పరిస్థితి ఉద్రిక్తం. -పోకిరీల హంగామాతోపోలీసులు కలకలం

తెహెల్కా న్యూస్ : హైదరాబాద్ మాదాపూర్‌లో అర్ధరాత్రి పోకిరీలహంగామా కలకలం రేపింది. నీలోఫర్ వద్ద కార్లు, బైక్‌లతో కొందరుయువకులు రోడ్లపై రేసింగ్‌కు పాల్పడ్డారు వీకెండ్ కావడంతో అర్ధరాత్రి సమయంలో రోడ్లపై వేగంగా దూసుకెళ్తూ రేసింగ్! వీకెండ్ కావడం తో అర్ధరాత్రి సమయంలో రోడ్లపై వేగంగా దూసుకెళ్తూ రేసింగ్ చేశారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయినా రేసర్లు పట్టించుకోకుండా పోలీసుల వైపునకు 2లో..

## కేసీఆర్ మోసం చేశాడు.. మేం న్యాయం చేస్తాం



-పాలమూరు ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తి చేస్తాం
-ఎమ్మెల్యే శంకర్ కృషితోనే లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కు నిధులు
-భూసేకరణ వెంటనే మొదలవుతుంది
-గత ప్రభుత్వం పూర్తిగా ద్రోహం చేసింది
-రాష్ట్ర పశుసంవర్ధక, క్రీడలు,యువజన సర్వీసుల శాఖ వాకిటి శ్రీహరి

తెహెల్కా న్యూస్ : పాలమూరు ప్రాజెక్టు పేరు చెప్పి రెండుసార్లు ఘనవిజయం సాధించి తరువాత మాట తప్పి కేసీఆర్ పాలమూరు ప్రజలకు ద్రోహం చేశాడు.కానీ,పాలమూరు బిడ్డగా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలమూరుకు న్యాయం చేస్తాడు.పాలమూరు ప్రాజెక్టును వెంటనే పూర్తి చేస్తాం,లక్ష్మీదేవి పల్లి రిజర్వాయర్ కలను సాకారం చేస్తాం అని రాష్ట్ర క్రీడలు,పాడి, పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ఆదివారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన 2లో..

## తెలంగాణలో మారుతున్న వాతావరణం...!

వాతావరణ శాఖ తెలిపిన వివరాల ప్రకారం..నైరుతి రుతుపవనాలు ఆగ్నేయ అరేబియా సముద్రంలోని మరికొన్ని ప్రాంతాలు, కొమరిన్ ప్రాంతం,నైరుతి,ఆగ్నేయ బంగాళాఖాతం,అండమాన్ సముద్రంలోని మిగిలిన ప్రాంతాలు, తూర్పు-మధ్య బంగాళాఖాతంలోని మరికొన్ని ప్రాంతాల వైపు మరింత ముందుకు సాగే పరిస్థితులు అనుకూలంగా ఉన్నాయి.ఇక మరోవైపు దక్షిణ బీహార్ పరిసర ప్రాంతాల నుంచి జార్ఖండ్,ఒడిశా మీదుగా ఉత్తర కోస్తా ఆంధ్ర తీరం వరకు ఉత్తర-దక్షిణ ద్రోణి కొనసాగుతోంది.ఇది సగటు సముద్ర మట్టానికి సుమారు 1.5 కిలోమీటర్ల ఎత్తులో విస్తరించి ఉందని అధికారులు తెలిపారు.ఈ ప్రభావంతో తెలంగాణలో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని పేర్కొన్నారు. మూడు రోజుల వాతావరణ సూచన ఆదివారం,సోమవారం,మంగళవారం రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.ముఖ్యంగా సాయంత్రం మరియు రాత్రి వేళల్లో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు పడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని తెలిపింది.అదే సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని హెచ్చరించింది.వర్షాల ప్రభావంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలికంగా ఉష్ణోగ్రతలు తగ్గినా.. రాష్ట్రవ్యాప్తంగా గరిష్ట ఉష్ణోగ్రతలు మాత్రం ఇంచుమించు ప్రస్తుత స్థాయిలోనే కొనసాగే అవకాశముందని పేర్కొంది. కొన్ని జిల్లాలకు వడగాల్పుల హెచ్చరిక వర్షాల సూచనలు ఉన్నప్పటికీ.. రాష్ట్రంలోని కొన్ని ఉత్తర,తూర్పు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.మధ్యాహ్నం సమయంలో ఎండ తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.ఉరుములు,మెరుపుల సమయంలో ప్రజలు చెట్ల కింద నిలబడకూడదు.ఈదురుగాలుల సమయంలో అవసరం లేకపోతే బయటకు వెళ్లకుండా ఉండాలి. మధ్యాహ్నం వేళల్లో అధిక ఎండలో ఎక్కువసేపు తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.తగినంత నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలి.రాబోయే రోజుల్లో నైరుతి రుతుపవనాల పురోగతితో తెలంగాణలో వర్షాల తీవ్రత మరింత పెరిగే అవకాశాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు భావిస్తున్నారు.

## రేవంత్‌కు మోదీ ఆఫర్..

ఇక పార్టీ అంతర్గత వ్యవహారాలు, వివాదాలపై కూడా అరవింద్ ఓపెన్‌గా స్పందించారు. రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్‌తో ఉన్న విభేదాలపై మాట్లాడుతూ.. పార్టీలో అభిప్రాయ భేదాలు సహజమని, అయితే తాను ఎవరిపైనా అధిష్ఠానానికి ఫిర్యాదులు చేయలేదన్నారు. అలాగే బండి సంజయ్ కుమారుడు బండి భగీరథ్‌పై నమోదైన పోక్సో కేసు వెనుక తన హస్తం ఉందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు, ఆ ఊహాగానాల్లో ఎలాంటి నిజం లేదన్నారు. పోక్సో కేసు నమోదైన తర్వాత తాను బండి సంజయ్ తో మాట్లాడలేదని చెప్పారు. గతంలో తానే రాష్ట్ర అధ్యక్ష పదవి కావాలని కోరానని, అయితే కొత్తగా పార్టీలోకి రావడంతో అది కుదరదని అధిష్ఠానం తేల్చి చెప్పినట్లు వెల్లడించారు.

దేశవ్యాప్తంగా బీజేపీ అధికారంలోకి వస్తున్నా, తెలంగాణలో మాత్రం అధికారం చేరువలో కనిపించకపోవడానికి స్థానిక నాయకత్వ సమస్యలే కారణమని అర్వింద్ అంగీకరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ తరహాలో పెద్ద గ్రూప్ లీడర్లు లేకపోవడం తమ పార్టీకి ప్రధాన సమస్యగా మారిందన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్రంలో తాము అధికారంలోకి రాకపోవడం తమ పార్టీ తప్పేనని, ప్రజలు ఆ సమయంలో తమను కోరుకోలేదన్నది నిజమని ఆయన స్పష్టం చేశారు. అలాగే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వంలోని సగం క్యాబినెట్‌లో క్వాలిటీ కాంగ్రెస్ లేదని, సీఎం రేవంత్‌రెడ్డి దగ్గర పనిచేసేందుకు మంత్రులే ఇష్టపడటం లేదని అన్నారు.

## మాదాపూర్‌లో అర్ధరాత్రి సమయంలో బైకులు,కార్లతో హంగామా

వీకెండ్ కావడం తో అర్ధరాత్రి సమయంలో రోడ్లపై వేగంగా దూసుకెళ్తూ రేసింగ్ చేశారు. వారిని అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించారు. అయినా రేసర్లు పట్టించుకోకుండా పోలీసుల వైపునకు దూసుకెళ్లారు. దీంతో పోలీసులు వెంటాడి వారిని పట్టుకున్నారు. ఆపాలని హెచ్చరించినప్పటికీ కొందరు కార్లలో వేగంగా పారిపోవడానికి ప్రయత్నించారు. రేసింగ్ చేస్తూ తప్పించుకునే ప్రయత్నం చేసిన వారిని పోలీసులు అడ్డుకుని అదుపులోకి తీసుకున్నారు. కొన్ని వాహనాలు పోలీసులపై దూసుకువచ్చే ప్రయత్నం చేయగా పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. పోలీసులు ఓ కారు అద్దాలను పగులగొట్టి లోపల ఉన్న వారిని బయటకు తీసుకుని అదుపులోకి తీసుకున్నారు. వీకెండ్ వస్తే చాలు నగరంలోని పలు ప్రాంతాల్లో అర్ధరాత్రి రేసింగ్‌లు, హంగామాలు పెరుగుతున్నాయని, ఇలాంటి ఘటనలపై కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

## జొన్న, మొక్కజొన్న రైతులకు గుడ్ న్యూస్ చెప్పిన తెలంగాణ ప్రభుత్వం

తెలంగాణలోని అన్నదాతలకు రేవంత్‌రెడ్డి సర్కార్ తీపి కబురు అందించింది. రాష్ట్రంలో జొన్న, మొక్కజొన్న పంటల కొనుగోళ్లకు భారీగా నిధులను కేటాయిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ వివరాలను వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మొక్కజొన్న కొనుగోలుకు రూ.1,800 కోట్లు, జొన్న కొనుగోలుకు రూ.1,100 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మొక్కజొన్న సేకరించాలని తాము కోరినప్పటికీ కేంద్ర ప్రభుత్వం స్పందించలేదని, అందుకే రైతులను ఆదుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా ముందుకొచ్చిందని మంత్రి స్పష్టం చేశారు. భారీ దిగుబడుల నేపథ్యంలో రైతులను కాపాడాలనే లక్ష్యంతో సీఎం రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని తుమ్మల పేర్కొన్నారు. మొక్కజొన్న సేకరణకు ఇదివరకే రూ.4,000 కోట్లు విడుదల చేయగా, తాజా కేటాయింపులతో కలిపి ఆ మొత్తం రూ.5,800 కోట్లకు చేరిందన్నారు. జిల్లాల వారీగా ఈ పంటల సేకరణకు తక్షణమే ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. దీనితో పాటు పొద్దుతిరుగుడు రైతులను కూడా ఆదుకుంటామని, 25 శాతానికి మించి ఆ పంటను కొనుగోలు చేయాలని సీఎం ఆదేశించారని తెలిపారు.

# జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ భీమా'

కులమతాలకు అతీతంగా,పేద ధనిక భేదం లేకుండా రాష్ట్రంలోని కోటీ 15 లక్షల కుటుంబాలకు ఈ భీమా రక్షణ కవచంలా నిలుస్తుందని ఉప ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు.గత ప్రభుత్వ హయాంలో ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలు కనీసం లక్ష రూపాయల సాయం కోసం చెప్పులరిగేలా తిరిగినా ఫలితం లేకపోయిందని భట్టి విమర్శించారు.అటువంటి దుస్థితి పునరావృతం కాకూడదనే ఉద్దేశంతోనే,ప్రమాదవశాత్తు కుటుంబ యజమానిని కోల్పోయిన ప్రతి ఇంటికీ రూ.5 లక్షల భీమా వర్తింపచేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని అన్నారు. దీనికి సంబంధించి అధికారులు త్వరలోనే ప్రతి ఇంటికీ వచ్చి వివరాలు సేకరిస్తారని డిప్యూటీ సీఎం తెలిపారు.

**వ్యాపార వేత్తలుగా మహిళలు- లక్ష కోట్లకు వడ్డీలేని రుణాలు**

మహిళలను కేవలం లబ్ధిదారులుగా కాకుండా,వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.అందులో భాగంగా మే 27వ మధిర నియోజకవర్గం ఎర్రుపాలెం మండలం రాజుపాలెం గ్రామంలో రాష్ట్రవ్యాప్తంగా మహిళా సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్లు కేటాయించే పథకాన్ని ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించారు.మహిళా సంఘాలకు ఏటా రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి తెలిపారు. అవసరమైతే దీనిని రూ.లక్ష కోట్లకు పెంచుతామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణిస్తున్నారని తెలిపారు. త్వరలోనే మహిళా వ్యాపారవేత్తల కోసం ప్రత్యేకంగా 550 ఆర్టీసీ బస్సులను కేటాయించనున్నట్లు ఉప ముఖ్యమంత్రి వెల్లడించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు.

**గ్రామాల్లో 'సన్నబియ్యం' పండుగ**

మార్కెట్లో కిలో రూ.50-55 పలుకుతున్న మేలు రకం సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా అందజేస్తున్న ఏకైక ప్రభుత్వం ప్రజా ప్రభుత్వమని సగర్వంగా ఉప ముఖ్యమంత్రి ప్రకటించారు.ప్రతి మనిషికి 6 కేజీల చొప్పున నేరుగా పేదల ఇళ్లకే సన్న బియ్యాన్ని పంపిస్తామని చెప్పారు. గృహజ్యోతితో 53 లక్షల కుటుంబాలకు లబ్ధి రాష్ట్ర వ్యాప్తంగా గృహజ్యోతి పథకం కింద 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తుండటం వల్ల రాష్ట్రంలోని 53 లక్షల కుటుంబాలకు కరెంటు బిల్లుల భారం తప్పిందని అన్నారు.అనేక గ్రామాల్లో 95 శాతం ప్రజలు 'జీరో' బిల్లులు పొందుతున్నారని ఆయన వివరించారు.

**సొంతింటి కల సాకారం**

గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పేరుతో ప్రజలను వంచించిందని భట్టి ఆరోపించారు.తమ ప్రభుత్వం ప్రతి పేదవానికి ఇల్లు నిర్మించుకోవడానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం అందజేస్తోందన్నారు.ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 4.50 లక్షల ఇళ్లు మంజూరు చేశామని తెలిపారు. నిన్నటి క్యాబినెట్ సమావేశంలో మరో 2 లక్షల ఇళ్లను అదనంగా మంజూరు చేస్తూ నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. గుడిసెలు లేని రాష్ట్రంగా తెలంగాణను నిలబెట్టడమే ప్రజా ప్రభుత్వం ప్రథమ ప్రాధాన్య లక్ష్యమని అని చెప్పారు.ఇళ్ల నిర్మాణం పూర్తయ్యాక కార్యకర్తలే దగ్గరుండి గృహప్రవేశాలు చేయించాలని సూచించారు.

**అల్పాహారంతో విద్యార్థులకు భరోసా**

ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లే చిన్నారులు ఆకలితో ఉండకూడదన్న ఉద్దేశంతో దేశంలోనే తొలిసారిగా ఉచిత 'బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ప్రవేశపెట్టామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ప్రకటించారు. జూనియర్ కాలేజీ విద్యార్థులకు మధ్యాహ్న భోజన వసతి కల్పిస్తున్నట్లు ఆయన చెప్పారు.

**ప్రతి గింజను కొంటాం**

రైతుల పండించిన ప్రతి మొక్కజొన్న గింజను,ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరకే కొనుగోలు చేస్తుందని రైతులకు ఉప ముఖ్యమంత్రి ధైర్యం చెప్పారు. దేశంలో ఎక్కడా మొక్కజొన్న కొనుగోళ్లు జరగకపోయినా, తెలంగాణలో పండిన ప్రతి మొక్కజొన్న గింజను,ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ప్రజా ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, రైతులను ఆదుకుంటోందని అన్నారు.రైతుల అవసరాల కోసం క్యాబినెట్‌లో చర్చించి ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

**కుట్రలను తిప్పికొట్టండి**

ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, అటువంటి కుట్రలను కార్యకర్తలు తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. త్వరలోనే ప్రభుత్వ పథకాలపై ఇంటింటికీ పాంప్లెట్లు పంపిణీ చేస్తామని,కాంగ్రెస్ కార్యకర్తలు గర్వంగా,తలెత్తుకుని గ్రామాల్లో పర్యటించి ప్రజలకు వాస్తవాలు వివరించాలని భట్టి విక్రమార్క కోరారు."మేము ప్రజలకు మాట ఇచ్చాం,ఈరోజు చేసి చూపిస్తున్నాం" అని ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజల ముందుకు ధైర్యంగా వెళ్లి చెప్పేలా తమ ప్రభుత్వం పనిచేస్తోందని అన్నారు."ఇది మన ప్రభుత్వం,ఇది మనం చేసుకున్న అభివృద్ధి" అని సగర్వంగా చెప్పుకునే అవకాశాన్ని ఈ ప్రభుత్వం కల్పించిందని భట్టి విక్రమార్క చెప్పారు.

# ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం చేయాలి

రైతు సంక్షేమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు,పౌర సరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, ఖమ్మం జిల్లా నుండి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, వివిధ ప్రాంతాల నుండి రాష్ట్ర మంత్రులు జూపల్లి కృష్ణారావు,అడ్లూరి లక్ష్మణ్,పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, ఇతర అధికారులతో కలిసి ఇతర మంత్రులు, అన్ని జిల్లాల కలెక్టర్లు, అధికారులు,పార్లమెంట్ సభ్యులు,శాసన మండలి సభ్యులు,శాసన సభ్యులతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా 141 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం సాగు జరిగిందని, ఇందులో 75 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు లక్ష్యంగా కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల 575 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి,8 వేల 749 కోట్ల రూపాయల కనీసం మద్దతు ధరను విడుదల చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా 21 కోట్ల గోనె సంచులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచడం జరిగిందని,కొనుగోలు కేంద్రాలలో వేచి ఉన్న 8 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన కొనుగోలు చేపట్టాలని తెలిపారు.ఈ నెల చివరికల్లా కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని,సరిహద్దు జిల్లాలలో చెక్ పోస్టులను ఏర్పాటు చేసి బయట రాష్ట్రాల నుంచి వరి ధాన్యము,జొన్నలు, మొక్కజొన్నలు రాకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని తెలిపారు. తాలు,తరుగు విషయంలో రైస్ మిల్లర్లు, దళారులు రైతులను మోసం చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని,కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు త్వరగా టాబ్ లో నమోదు చేసి రైతులకు నగదు చెల్లింపు త్వరితగతిన పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని,రైతులకు ఎలాంటి నష్టం రాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.వరి ధాన్యం కొనుగోలు విషయంలో తప్పుడు వార్తలను ఖండించాలని,ప్రతికూల వార్తలపై అధికారులు వెంటనే స్పందించాలని, రికార్డు స్థాయిలో కొనుగోలు చేసిన విషయాలను ప్రచారం చేయాలని తెలిపారు.

# రాష్ట్రంలో అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన తాజా కేబినెట్ సమావేశంలో ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచే పలు నిర్ణయాలకు ఆమోదం లభించింది. విద్యార్థుల పోషకాహారం నుంచి పేదలకు గృహాలు, పరిశ్రమల పెట్టుబడుల నుంచి విద్యుత్ రంగ అభివృద్ధి వరకు పలు అంశాలపై ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాలు తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి దిశగా ఈ నిర్ణయాలు కీలకంగా మారనున్నాయని ప్రభుత్వ వర్గాలు భావిస్తున్నాయి. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మంత్రులు వెల్లడించారు. తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేసే లక్ష్యంతో రాష్ట్రంలోని అన్ని జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది. ఇప్పటి వరకు ప్రభుత్వ పాఠశాలల్లో కొనసాగుతున్న ఆహార కార్యక్రమాలను మరింత విస్తరిస్తూ, జూనియర్ కళాశాల విద్యార్థులను కూడా ఈ పరిధిలోకి తీసుకురానున్నారు. దీనితో పాటు విద్యార్థులకు ఉదయం అల్పాహారం, పాలు అందించే అంశంపై కూడా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. విద్యార్థుల్లో పోషకాహార లోపాన్ని తగ్గించడం, చదువుపై మరింత ఆసక్తి పెంచడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా భావిస్తున్నారు. అలాగే డీసీఎంఎస్‌లను మార్క్ ఫెడ్‌లో విలీనం చేయడం, తెలంగాణ రూరల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌ను సంబంధిత సంస్థలో విలీనం చేసే అంశాలకు కూడా కేబినెట్ ఆమోదం తెలిపినట్లు సమాచారం. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ, పునరావాసం, మౌలిక వసతుల కల్పన కోసం రూ.587 కోట్ల కేటాయింపుకు కూడా ఆమోదం లభించింది.

# కేసీఆర్ మోసం చేశాడు..మేం న్యాయం చేస్తాం

సమావేశంలో ఆయన మాట్లాడుతూ..లక్ష్మీదేవిపల్లి రిజర్వాయర్ ను పూర్తి చేయకపోతే ఏ నాయకుడైనా జీవితంలో ఏదో ఒకటి కోల్పోయినట్లే అని స్పష్టం చేశారు.కెసిఆర్ కు అడ్రస్ లేకపోయినా పాలమూరు జిల్లాలో ప్రాజెక్టు పూర్తి చేస్తాడని నమ్మి గెలిపించారని,కానీ,కేవలం తమ అవినీతి కోసం ఈ ప్రాజెక్టును వాడుతున్నారని ఆరోపించారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి 21 స్టేజీలు నీళ్లు దిగుమతి చేసుకుంటామంటూ కేవలం 18 స్టేజీలకు పరిమితం చేశారని,58 వేల కోట్లు మంజూరు అయితే కేవలం 28 వేల కోట్లు మాత్రమే ఈ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారని విమర్శించారు.ప్రజా సంక్షేమం విషయంలో ఎవరు తప్పు చేసినా ప్రశ్నించాల్సిన బాధ్యత ప్రజలపై ఉంటుందని,చివరికి తాము తప్పు చేసిన ప్రశ్నించాలని గుర్తు చేశారు. పాలమూరు ప్రాజెక్టు విషయంలో శంకర్ తో కలిసి సీఎంను కలవడం, మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కలవడం,అనుకున్నది సాధించడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు.బోర్లు వేసిన చుక్క నీరు రాని స్థితిలో ఉన్న పాలమూరుకు ప్రాజెక్టు అవసరం ఎంతగానో ఉందని అన్నారు.ప్రస్తుతం రంగారెడ్డి,మహబూబ్ నగర్ జిల్లాలలో కలెక్టరేట్లలో సమావేశాల అనంతరం చర్చించి ప్రాజెక్టు విషయంలో ముందడుగు వేస్తామని స్పష్టం చేశారు.భూసేకరణ నిర్వహించి పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేస్తామని అన్నారు. ఈ విషయంలో వీర్లపల్లి శంకర్ పట్టుదలతో ఉన్నాడని,సీఎం కూడా దీనిని వదిలిపెట్టడని ఆయన స్పష్టం చేశారు.పర్యావరణ అనుమతి లేకుండా,భూసేకరణ లేకుండా ఇష్టారాజ్యంగా పనులు చేపట్టి నిధులు దుర్వినియోగం చేశారని గత ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాళేశ్వరం కోట్లు ఖర్చుపెట్టిన గత ప్రభుత్వం పాలమూరును ఎందుకు విస్మరించిందో యువత ప్రశ్నించి తెలుసుకోవాలని పిలుపునిచ్చారు.జనగణనతో కొత్త వెలుగు జనగణన,కులగణన కార్యక్రమాల ద్వారా ఎస్సీ,ఎస్టీ,బీసీలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ప్రజల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంటే పింకు మీడియా తమపై దుష్ప్రచారాలు చేస్తుందని, ఇలాంటివి నమ్మవద్దని శిక్షించారు. గతంలో ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందని,ఈవిడత ప్రతి నియోజకవర్గానికి మరో రెండు వేల ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం ప్రజల కోసం చేపడుతున్న సంక్షేమ పథకాలను గ్రామాలలో విస్తృతంగా ప్రచారం చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తో పాటు మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం,మహమ్మద్ అలీ ఖాన్ బాబర్,మున్సిపల్ వైస్ చైర్మన్ అందమోహన్,చెంది తిరుపతిరెడ్డి, పి.రఘు,కృష్ణారెడ్డి తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## తనపై తప్పుడు ప్రచారం జరుగుతోంది:టీపీసీసీ చీఫ్

తనపై వచ్చిన బిగ్ టీవీ కథనాలపై స్పందిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.పార్టీ తనను సరైన వ్యక్తిగా భావించినందుకే ఈ బాధ్యత అప్పగించిందని తెలిపారు.తన నాయకత్వంపై కాంగ్రెస్ అధిష్ఠానానికి పూర్తి నమ్మకం ఉందన్నారు.ప్రస్తుతం ఏఐసీసీ దృష్టిలో తెలంగాణ పీసీసీ దేశంలోనే అత్యుత్తమ పీసీసీలలో ఒకటిగా నిలిచిందని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.పార్టీ బలోపేతం కోసం తాను కృషి చేస్తున్నానని,కొందరు వ్యక్తులు రాజకీయ కారణాలతోనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.

# పట్నం చెత్తకు పల్లె శిక్ష ఎందుకు?

తెహెల్కా రంగారెడ్డి జిల్లా మే24 ప్రతినిధి ఈ.పద్మారావు కాపు:

ఓ చెత్తకుప్ప ఆవేదన నమస్కారం...



నేను పట్నంలో పేరుకుపోయిన ఒక చెత్తకుప్పను.నన్ను పుట్టించింది మీరే... ఈ నగర ప్రజలే.కానీ ఇప్పుడు నన్ను చూసి ముక్కు మూసుకుంటున్నారు.వద్దు... పొమ్మ అంటున్నారు.సరే, నేను ఇక్కడ ఉండకూడదంటే... నన్ను ఎక్కడికి తీసుకెళ్తారు?ఇప్పుడు నన్ను మోసుకెళ్లి పచ్చని పల్లెల మధ్యలో పడేయాలని చూస్తున్నారు. సిద్ధాపూర్ వంటి గ్రామాల దగ్గర పడేస్తే... అక్కడి అమాయక ప్రజలు,పంటపొలాలు నాకొద్దు ఈ నరకం అని విలవిల్లాడుతున్నాయి. అయితే నా తప్పేంటి...? నేను పుట్టుకతోనే మీకు శత్రువునా...? మీరు వాడి పారేసిన వస్తువులే నా రూపం. తడి చెత్తను వేరు చేసి మట్టిలో కలిపి ఉంటే... నేను ఎరువుగా మారి పంటలకు జీవం ఇచ్చేవాడిని. పొడి చెత్తను వేరు చేసి రీసైక్లింగ్ చేసి ఉంటే... కొత్త రూపంలో మళ్లీ ఉపయోగపడేవాడిని. కానీ మీరు ఏం చేశారు...? అన్నీ కలిపి నన్ను ఒక విషపు గుంతగా మార్చేశారు. ప్లాస్టిక్, కెమికల్స్, కుళ్ళిపోయే పదార్థాలన్నీ కలిపి నన్ను కుళ్లగొట్టి... ఇప్పుడు నేను విషవాయువులు వెదజల్లే రాక్షసుడిగా మారిపోయాను. నన్ను సరిగా నిర్వహించకుండా... ఇప్పుడు నన్నే తప్పుపడుతున్నారు. ఇది న్యాయమా...? ఓ అధికారులారా... పట్నం సమస్యను పల్లె మీద మోపడం పరిష్కారమా? చెత్తను తరలించడం కాదు... సక్రమంగా నిర్వహించడం నేర్చుకోండి. ప్రజలారా... నన్ను శత్రువుగా చూడకండి... మీ అలవాట్లను మార్చుండి... నన్ను వేరు చేయండి... నేను మళ్లీ మీకు మిత్రుడిగా మారుతాను.

## నూతన "శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" వ్యాపార ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన నాయకులు: ప్రేమ కుమార్

కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 24



కొండాపూర్ లోని బొటానికల్ గార్డెన్ రోడ్ వద్ద నూతనంగా ప్రారంభమైన శుభమ్ గ్రాండ్ బ్యాంకెట్ హాల్" మరియు శుభమ్ గ్రాండ్ టేక్ ఏ వే అండ్ కేటరింగ్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి డా. యాళ్ళ వరప్రసాద్, ఎం. వెంకటేశ్వర రావు ఆహ్వానం మేరకుబీజేపీ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ జనసేన పార్టీ కో-ఆర్డినేటర్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్, అఖిల భారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రేమకుమార్ గారు మాట్లాడుతూ, "ప్రస్తుత వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఒకేచోట ఆతిథ్యం, విందు, వినోదం మరియు వేడుకల కోసం ఉత్తమమైన సౌకర్యాలు అందించాలనే సంకల్పంతో ఈ వ్యాపారాలను ప్రారంభించడం చాలా అభినందనీయం. యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆలోచనలతో ముందుకు రావడం సమాజానికి, స్థానిక ఆర్థికాభివృద్ధికి ఎంతో ఉపయోగకరం. ప్రజలకు నాణ్యమైన సేవలు అందిస్తూ ఈ సంస్థలు మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. ఎప్పటిలాగే మా ఆశీస్సులు, ప్రోత్సాహం మరియు సహకారం ఎల్లప్పుడూ ఉంటాయి" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు వేముల మహేష్, పోలెబోయిన శ్రీనివాస్, పోలెబోయిన గోపి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బొద్దింకల రథచక్రాల్



కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 24

వస్తున్నాయ్ వస్తున్నాయ్బొద్దింకల రథచక్రాల్ యేళ్ళకేండ్లుగా పేరుకుపోయిన అవినీతి అంతానికి నల్లదనం, నిరుద్యోగం నల్లకోటు నీతిబాహ్యం పచ్చరాతల శకునిగాళ్ళ రాజకీయ కార్పోరేట్ల చెదపట్టిన చెరలనుండి స్వేచ్ఛను ప్రకటించే కాక్రోచ్ లు సంఘటితమై వస్తున్నాయ్. వస్తున్నాయ్. మనువాదం అసమానం మనిషి మనుగడపై మాంసపు ఖేదం దరిద్ర దరిత్రి దావానంలా నిత్యం రగిలే కాష్టంనార్పగ వస్తున్నాయ్ వస్తున్నాయ్ కాక్రోచ్ రక్షక రథచక్రాల్ వస్తున్నాయ్ వస్తున్నాయ్. పదండి ముందుకు పదండి దన్నుగ ప్రగతి పథానికి మార్గంచూపే కాక్రోచ్ దండులో కథం తొక్కుతూ కార్పోరేటుల కుటిలత కూల్చే కార్యదీక్షలో కరములు కోరుతున్న కొండూరి. కోటిబాబు, హైకోర్టు అడ్వకేట్ ఎస్ పిటియు, హైదరాబాద్.

# త్యాగధనులు కోరుకున్న రాజ్యం నిర్మిద్దాం

-టి ఆర్ పి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ వనజక్క

-ఘనంగా కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి వర్ధంతి

తెహెల్కా న్యూస్ :






పీడిత ప్రజల విముక్తి కోసం ప్రాణ త్యాగాలు చేసిన త్యాగధనులు కోరుకున్న రాజ్యం నిర్మించడం కోసం పీడిత అణగారిన ప్రజలు ఐక్యంగా పోరాటం చేయాలని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు, పటేల్ సుధాకర్ రెడ్డి సహచరి పటేల్ వనజక్క పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా కేంద్రం వడ్డేపల్లిలో టి ఆర్ పి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన పీపుల్స్ వార్ పార్టీ కేంద్ర కమిటి సభ్యులు కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి 17 వ వర్ధంతి కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. పీడిత ప్రజల విముక్తి పోరు బాట పట్టిన వేల మంది ఉద్యమకారులను పాలకులు కాల్చి చంపినారని, ఉన్నత విద్యావంతులైన ఎంతో మంది జీవితాలను త్యాగం చేసి ఉద్యమ బాట పట్టి ప్రజలకు ఎన్నో హక్కులు సాధించిపెట్టారని అలాంటి త్యాగాదనులు కలలుకన్న రాజ్య నిర్మాణం ద్వారానే భారతదేశంలో సమసమాజం ఏర్పడుతుందని అన్నారు. సంపన్న భూస్వామ్య కుటుంబంలో పుట్టిన పటేల్ సుధాకర్ రెడ్డి కుటుంబం నుండే తిరుగుబాటు మొదలు పెట్టి రాడికల్ విద్యార్థి నాయకులుగా, దళ కమాండర్ గా, దండకారణ్యంలో పని చేసి కేంద్ర కమిటి సభ్యునిగా ఎదిగారని, రాజ్య హింసను, కష్టాలను, కన్నీళ్ళను తట్టుకొని ఉద్యమించిన వీరుణ్ణి 2009 లో బూటకపు ఎన్కౌంటర్ లో చంపేశారని ఆ మహా నాయకుడు కాంక్షించిన రాజ్య నిర్మాణం కోసమే తను టి ఆర్ పి పార్టీలో చేరానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆల్ ఇండియా ఒబిసి జాక్ చైర్మన్ సాయిని నరేందర్ మాట్లాడుతూ బూటకపు ప్రజాస్వామ్య పాలనను నిరసించిన పోరాట యోధులు ఎందరో అడవి బాట పట్టి ఉద్యమించారని, రెండు తరాల చురుకైన, అంకితభావం కలిగిన యువతను పాలకులు కాల్చి చంపారని, అలాంటి త్యాగధనుల లక్ష్యం కోసం ఐక్య పోరాటాలు చేయాలను అన్నారు. 80 ఏండ్లుగా దేశాన్ని పాలించిన ఆయా పార్టీలు ప్రజలను అన్ని రకాలుగా దోచుకున్నారని, రాష్ట్రంతో పాటు దేశంలో అణగారిన వర్గాల రాజ్యం నిర్మితం కోసం తీన్మార్ మల్లన్న నాయకత్వంలో నడుస్తున్న టి ఆర్ పి పార్టీకి అండగా నిలవాలని ఆయన అన్నారు. త్యాగధనులు కోరుకున్న రాజ్య నిర్మాణం కోసం తీన్మార్ మల్లన్న చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మాధం రజిని కుమార్ యాదవ్ మాట్లాడుతూ కామ్రేడ్ పటేల్ సుధాకర్ రెడ్డి తన జీవితాన్ని బహుజనుల విముక్తి కోసం అంకితం చేసిన మహానేతని, బీ.సీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలపై జరుగుతున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ అన్యాయాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడారని. ఆయన ఆశయాలు కేవలం చరిత్ర పుటల్లోనే మిగలకుండా, వాటిని ప్రజల జీవితాల్లో అమలు చేయడం మా బాధ్యతని అన్నారు. నేడు తెలంగాణలో బహుజన సమాజానికి రాజకీయ అధికారాన్ని అందించాలనే లక్ష్యంతో తీన్మార్ మల్లన్న నాయకత్వంలో టి ఆర్ పి ముందుకు సాగుతోందని, అమరవీరుల త్యాగాలకు నిజమైన గౌరవం అంటే బహుజన రాజ్యాధికారాన్ని స్థాపించడమేనని అన్నారు. ప్రతి కుటుంబానికి విద్య, వైద్యం, ఉపాధి, గౌరవం అందే సమాజం కోసం టి ఆర్ పి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఆర్ పి రాష్ట్ర నాయకులు గిరగాని బిక్షపతి, గ్రేటర్ వరంగల్ అధ్యక్షులు మల్లికార్జున శాస్త్రి, న్యాయవాదులు జన్ను పద్మ, క్రరు పావని, వివిధ సంఘాల నాయకులు చాపర్తి కుమార్ గాడ్గే, మాజీ మావోయిస్టు నాయకులు, బీ.సీ సంఘాల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, విద్యార్థి, మహిళా నాయకులు, తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొని సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలు సమర్పించి నివాళులు అర్పించారు

# హిందూ సమ్మేళనం




కూకట్ పల్లి తెహెల్కా న్యూస్ ప్రతినిధి తెల్ల హరికృష్ణ మే 24

అల్విన్ కాలనీ డివిజన్ ఎల్లమ్మబండ పరిధిలోని జన్మభూమి కాలనీలో రేపు అనగా 25-05-2026 సోమవారం రోజున జరగబోయే హిందూ సమ్మేళనం కార్యక్రమము సాయంత్రం 5: 30 నిమిషములకు మొదలుకొని 7:30 నిమిషాలకు ముగియును. ఇట్టి హిందూ సమ్మేళన కార్యక్రమాన్ని కవర్ చేయాల్సిందిగా కూకట్పల్లి లో ప్రాతినిధ్యం వహిస్తున్న పత్రికా విలేకరులను సవినయంగా కోరుకుంటున్నాము. ప్రత్యేక ఆహ్వానం తెలుపుతున్నాము. మెల్లూరి శ్రీధర్ పంతులు, అధ్యక్షులు హిందూ సమ్మేళనం సమితి ఎల్లమ్మబండ.

## పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ గారి జన్మదినం సందర్భంగా హైదరాబాద్ గాంధీ భవన్ లో ఓబీసీ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు జరిగాయి

తెహెల్కా న్యూస్ :




ఇట్టి కార్యక్రమంలో ఓబీసి కన్వీనర్ డాక్టర్ కేతూరి వెంకటేష్, ఓబీసీ వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, పిసిసి ప్రధాన కార్యదర్శి ఠాగూర్ రణధీర్ సింగ్, పీసీసి ప్రధాన కార్యదర్శి డాక్టర్ అన్సారీ మరియు పీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ యాదవ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

## ఘనంగా పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు



(వరంగల్ మే 24 తెహెల్క న్యూస్ )

ఈరోజు తెలంగాణ రాష్ట్ర పీసీసీ అధ్యక్షుడు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ 61 సంవత్సర జన్మదిన కార్యక్రమం సందర్భంగా కేక్ కట్ చేసిన తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు అనంతరం నూతనంగా ఎన్నికైన రాజ్యసభ సభ్యుడు తొలిసారిగా వరంగల్ విచ్చేస్తున్న సందర్భంగా మడికొండలోని ఘన స్వాగతం పలికిన అగ్రనేతలు మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి నల్గొండ రమేష్ గుండేటి నరేందర్ కరాటే ప్రభాకర్ బసవరాజ్ శ్రీమాన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పరమేష్ వరంగల్ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి పోలేపాక ప్రసాద్ దూపత్ సంపత్ జన్ను రవి గోరంటల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన పంట అవశేషాలను కాల్చవద్దన్న జనగామ డిసిపి రాజమహేందర్ నాయక్



(జనగామ మే 24 తెహెల్కా న్యూస్ జనగామ ప్రతినిధి)

జనగామ జిల్లా కేంద్రంలోని డీసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన జనగామ వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేందర్ నాయక్ ప్రజలకు పంట పండిన తర్వాత పంట అవశేషాలను కాల్చవద్దని ప్రజలకు తెలియజేశారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణానికి తీవ్ర హాని కలుగుతుంది. దీనివల్ల గాలి కాలుష్యం పెరిగి, ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం పడుతుంది. ముఖ్యంగా ఎండాకాలంలో ఉష్ణోగ్రతలు అధికంగా ఉండటంతో చిన్న మంటలు కూడా పెద్ద అగ్నిప్రమాదాలుగా మారే ప్రమాదం ఉంది. అలాగే ఈ అగ్నిప్రమాదాల వల్ల మూగజీవాలు, పంటలు మరియు ఇతర ఆస్తులు నష్టపోవడం జరుగుతుంది. ఒకరి నిర్లక్ష్యం వల్ల మరొకరికి భారీ నష్టం కలిగే అవకాశముంది. కావున రైతులు మరియు ప్రజలు పంట అవశేషాలను కాల్చకుండా, పర్యావరణానికి అనుకూలమైన మరియు సురక్షితమైన ప్రత్యామ్నాయ పద్ధతులను అనుసరించాలని కోరారు.

## ఇంటి నుంచి వెళ్లిపోయిన వృద్ధుడు.. ఆచూకీ కోసం కుటుంబ సభ్యుల ఆందోళన.

ఎల్బీనగర్ నాగోల్, మే 24,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.



మేడ్చల్ జిల్లా నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బోడుప్పల్, నాగోల్ ఓల్డ్ విలేజ్ ప్రాంతానికి చెందిన కుంబం చిన్న పుల్లయ్య (65) అనే వృద్ధుడు ఇంటి నుంచి వెళ్లిపోయి కనిపించకుండా పోయిన ఘటన స్థానికంగా ఆందోళన కలిగిస్తోంది. ఆయన కుమారుడు కుంబం నరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 23వ తేదీ ఉదయం సుమారు 8:30 గంటల సమయంలో చిన్న పుల్లయ్య ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు బంధువుల ఇళ్లలో, పరిసర ప్రాంతాల్లో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో కుమారుడు నరయ్య నాగోల్ పోలీసులను ఆశ్రయించాడు. చిన్న పుల్లయ్య ఎత్తు సుమారు 5.5 అడుగులు, నలుపు రంగు, సన్నగా ఉంటారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన ఆచూకీ తెలిసిన వారు వెంటనే నాగోల్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు.

## వడదెబ్బతో వెంకటేష్ మృతి

### కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

తెహెల్కా న్యూస్ :



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరుకు చెందిన కామిటీకారి వెంకటేష్(47), అలియాస్ చిన్న ఆదివారం వడదెబ్బకారణంగా మృతి చెందాడు.వెంకటేష్ ఒక ప్రైవేటు షాప్ లో పనిచేసేవాడు.మృతునికి భార్య రేఖ,కుమారుడు లోకేష్)(8),కూతురు ఐశ్వర్య(6) లు ఉన్నారు'పేద కుటుంబానికి చెందిన వెంకటేష్ అలియాస్ చిన్న మృతి వారి కుటుంబాన్ని మరింత పేదరికంలోకి నెట్టింది. కుటుంబ పెద్ద అయినా వెంకటేష్ మరణించడంతో ఆ కుటుంబం దిక్కులేని పరిస్థితుల్లోకి మారింది. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వంతో పాటు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆదుకోవాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించాలి!

-మత స్వేచ్ఛ ను హరిస్తున్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను రద్దు చేయాలి
-సీఎం చంద్రబాబు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలి
-కదిరికోట ఆదెన్న

మంత్రాలయం.మే( 24)తెహెల్కా న్యూస్ :

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా కొనసాగించేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని డా.బి.ఆర్. అంబేద్కర్ భవన సాధన కమిటి చైర్మన్ కదిరికోట ఆదె న్న, దళిత రచయితల సంఘం (దరసం) వ్యవస్థాపక అధ్యక్షులు ఆరెకంటి భాస్కర్ లు కోరారు. ఆదివారం వారు మంత్రాలయంలో విలేకరుల సమావేశంలో పాత్రికేయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... షెడ్యూల్ కులాలకు చెందిన వారు మతం మారినంత మాత్రాన వారి సామాజిక పరిస్థితులు హోదా ఎక్కడ మారదని స్పష్టం చేశారు. ఎస్సీలు మతం మారితే రిజర్వేషన్లు పొందలేరని,ఎస్సీ హోదా ఉండదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. కుల వ్యవస్థ ఉన్నంతకాలం సామాజిక గుర్తింపులో అంతరాలు ఆర్థిక అసమానతలు, కుల వివక్షత కొనసాగుతూనే ఉంటాయన్నారు. కులం,కుల వివక్ష ఉన్నంతకాలం



ఎస్సీ, ఎస్టీ ఇతరులకు రిజర్వేషన్లు అమలు చేయాల్సిందేనని స్పష్టం చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 ఏదైనా మతాన్ని, దైవాన్ని పూజించుకునే హక్కు ప్రచారం చేసుకునే హక్కు కల్పించిందని గుర్తు చేశారు. అగ్రకులాలు, ఎస్టీలు మతం మార్చుకుంటే వారి కులం అలాగే పరిగణించబడుతుందని మాల మాదిగలు క్రైస్తవ మతం మార్చుకుంటే బి.సి. (సి)లుగా పరిగణించడం ఎంతవరకు సమంజసం అన్నారు. 5 శాతం ఉన్న అగ్రవర్ణాలకు ఈ బీసీ కోటా కింద రిజర్వేషన్లు పొందుతుంటే, ఎస్సీలను ఎస్సీ హోదా లేకుండా ఉండాలని కోరడం ఇంతకంటే దారుణం మరొకటి లేదన్నారు. ఎస్సీలకు మతంతో సంబంధం లేకుండా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మత స్వేచ్ఛను హరిస్తున్న 1950 ప్రెసిడెన్షియల్ ఆర్డర్ ను రద్దు చేయాలని లేకుంటే సవరణ చేయాలని డిమాండ్ చేశారు.1956 లో సిక్కు మతంలో ఉన్న దళితులను,1990 లో బౌద్ధమతంలో ఉన్న దళితులను ఎస్సీలుగా కొనసాగించినప్పుడు క్రైస్తవ ఇస్లాం మతాలలో ఉన్న దళితులు ఏ పాపం చేశారని ఆవేదన చెందారు.సుప్రీంకోర్టు తీర్పును పునః సమీక్షించి రాజ్యాంగ బెంచ్ కు పంపాలని కోరారు. పాస్టర్ చింతాడ ఆనంద్ వర్సెస్ ఆంధ్రప్రదేశ్ కేసులో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినందున రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు దళిత క్రైస్తవులకు ఎస్సి హోదా కొనసాగించాలని అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటులో చట్టబద్ధత కల్పించేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గంజహల్లి మహదేవ్ మాదిగ, కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) నాయకులు సప్పోగు తిమ్మన్న తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ అధ్యక్షుడు - ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ 60 వసంతాలు పూర్తి

జగిత్యాలలో టీపీసీసీ కన్వీనర్ షేక్ చాంద్ పాషా ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తల ఘన వేడుకలు

తెహెల్కా న్యూస్ :

ఈ రోజు జగిత్యాలలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ గారి 60వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని గౌరవప్రదంగా, ఉత్సాహభరితంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సెల్ టీపీసీసీ కన్వీనర్ షైఖ్ చందు పాషా మాట్లాడుతూ, మహేష్ కుమార్ గౌడ్ విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడని తెలిపారు. రాజకీయ జీవిత ప్రారంభం నుంచి నేటి వరకు ఒకే పార్టీకి విధేయుడిగా ఉంటూ, క్రమశిక్షణ, నిబద్ధత, కష్టపడి ఒక్కో మెట్టు ఎదుగుతూ నేడు టీపీసీసీ అధ్యక్షుడు మరియు ఎమ్మెల్సీ స్థాయికి చేరుకున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు, యువత మహేష్ కుమార్ గౌడ్ జీవన ప్రయాణం, అంకితభావం నుంచి స్ఫూర్తి పొంది, ఆయన నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు సాగాలని అన్నారు. షేక్ చాంద్ పాషా మాట్లాడుతూ, విద్యార్థి దశలో మహేష్ కుమార్ గౌడ్ కరాటే బ్లాక్ బెల్ట్ సాధించిన ప్రతిభావంతుడైన ఫైటర్ అని తెలిపారు. నిజామాబాద్‌లో అనేకమంది యువతకు కరాటే శిక్షణ ఇచ్చి క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం



పెంపొందించారని చెప్పారు. ఆయన వ్యక్తిత్వం, అంకితభావం, పోరాటస్ఫూర్తి ఆ రోజుల్లో యువతలో విశేష ఆదరణ పొందిందన్నారు. అలాగే తాను కూడా కరాటే బ్లాక్ బెల్ట్ సాధించి జగిత్యాల జిల్లాలో కోచింగ్ ఇచ్చిన రోజుల నుంచే మహేష్ కుమార్ గౌడ్ వ్యక్తిగతంగా తెలుసునని తెలిపారు. ఈరోజు కాంగ్రెస్ పార్టీలో ఆయనతో కలిసి పనిచేసే అవకాశం రావడం తనకు గర్వకారణమని, ఆనందకర విషయమని పేర్కొన్నారు. మహేష్ కుమార్ గౌడ్ మార్గదర్శకత్వం, స్ఫూర్తితో పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో జగిత్యాల డీసీసీ అధ్యక్షుడు గండంగి నందయ్య మున్సిపల్ చైర్మన్ లక్ష్మి శ్రీనివాస్ , మాజీ



మున్సిపల్ చైర్మన్ నాగభూషణం , మాజీ మున్సిపల్ చైర్మన్ అలవాలా జ్యోతి లక్ష్మణ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బండ శంకర్ , టౌన్ ప్రెసిడెంట్ కొత్త మోహన్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అందరూ కలిసి కేక్ కట్ చేసి మహేష్ కుమార్ గౌడ్ 60వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన కాంగ్రెస్ పార్టీ పట్ల చూపుతున్న అంకితభావం, విధేయత, క్రమశిక్షణ, నిరంతర సేవలను నాయకులు ప్రశంసిస్తూ, ఆయన నాయకత్వం తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ కార్యకర్తలకు, యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

## కాంగ్రెస్ మైనారిటీ పట్టణ అధ్యక్షులు రజియోద్దీన్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేత

-తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ం జువ్వాడి నర్సింగరావు
-జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య

తెహెల్కా న్యూస్ :

శనివారం మరణించిన కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ విభాగం అధ్యక్షులు మహమ్మద్ రజియోద్దిన్ కుటుంబాన్ని ఆదివారం తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య తో కలిసి పరామర్శించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రజీయోద్దీన్ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు





రజీయోద్దీన్ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు ఈకార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య కోరుట్ల మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మెట్పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రైసోద్దీన్ టిపిసిసి సెక్రటరీ బండ శంకర్ జగిత్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్ కౌన్సిలర్ షానాజ్ సుల్తాన్ రిజ్వాన్ రహీం తెడ్డు విజయ్ వాసీమ్ మాజీ కౌన్సిలర్ నయీమ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రహీం రంజిత్ శంకర్ రఫీ షీజ్జు అస్లాం సోహిల్ ఎన్నారై సెల్ చంద్ బాధిత కుటుంబ సభ్యులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# న్యూ గడ్డిఅన్నారంలో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

-సమస్యలు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులను మంజూరు చేయిస్తా.

ఎల్.బి.నగర్,మే 24,తేహెల్కా న్యూస్ ప్రతినిధి మురళీమోహన్ గౌడ్.

ఎల్బీనగర్ నియోజకవర్గంఈరోజు ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మార్నింగ్ వాక్‌లో భాగంగా గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని న్యూ గడ్డిఅన్నారం కాలనీలో పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా కాలనీ నూతన కమిటీ సభ్యులు మరియు స్థానిక ప్రజలు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా న్యూ గడ్డిఅన్నారం ప్రాంతంలో వరదనీటి సమస్యల పరిష్కారం కోసం అదనపు బాక్స్ డ్రైన్ నిర్మాణం చేపట్టాలని, ఇప్పటికే నిలిచిపోయిన బాక్స్ డ్రైన్ల మరమ్మతు పనులను



రాబోయే వర్షాకాలానికి ముందే శరవేగంగా పూర్తి చేయాలని స్థానికులు కోరారు. అదేవిధంగా కొన్ని సంవత్సరాల క్రితం నిర్మించిన రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నందున కొత్త రోడ్లు నిర్మించాలని, కాలనీలో భద్రత దృష్ట్యా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మాట్లాడుతూ,గత ప్రభుత్వ హయాంలో బాక్స్ డ్రైన్ల నిర్మాణాల కోసం సుమారు రూ.22 కోట్లు మంజూరయ్యాయని గుర్తుచేశారు. రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, అవసరమైన నిధులను మళ్లీ మంజూరు చేయించి బాక్స్ డ్రైన్ నిర్మాణ పనులను త్వరితగతిన ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.గతంలో అసంపూర్తిగా మిగిలిపోయిన బాక్స్ డ్రైన్స్ పనులు అధికారులతో మాట్లాడి పూర్తి చేయిస్తామని తెలిపారు.అలాగే నూతన రోడ్లు,సీ.సీ.కెమెరాలు కూడా మంజూరు చేయిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యాదగిరి, కార్యవర్గ సభ్యులు అర్జున్ రావు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు రమేష్ ముదిరాజ్, బిచేనేపల్లి వెంకటేశ్వర రావు, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్ కుమార్,శ్రీశైలం యాదవ్,గండి సన్నీ యాదవ్, ప్రదీప్, రాము తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి ఓర్వలేకే బీఆర్ఎస్ అసత్యపు ఆరోపణలు

-కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్


తెహెల్కా న్యూస్ :

అభివృద్ధికి మారుపేరు విజయరామణ రావు ఐతే, అక్రమ దందాలకు కేరాఫ్ దాసరి మనోహర్ రెడ్డి అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ అన్నారు. పెద్దపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేక బీఆర్ఎస్ నాయకులు అసత్య ఆరోపణలకు పాల్పడుతున్నారని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు భూషణవేణి సురేష్ గౌడ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం పెద్దపల్లి పట్టణంలోని సిరి ఫంక్షన్ హాల్లో మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య పై చేస్తున్న ఆరోపణల్లో ఎలాంటి వాస్తవం లేదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పెద్దపల్లి నియోజకవర్గం అవినీతి, అక్రమాల అడ్డాగా మారిందని ఆరోపించారు. మట్టి, ఇసుక దందాలు విపరీతంగా పెరిగాయని, రైతుల నుంచి వడ్ల కొనుగోళ్ల సమయంలో తరుగు పేరుతో భారీగా దోపిడీ జరిగిందని విమర్శించారు. మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి హయాంలో ప్రజా సమస్యలు పట్టించుకోకుండా అక్రమ వ్యవహారాలకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. బీఆర్ఎస్ పాలనలో నిర్మించిన రోడ్లు, డ్రైనేజీలు నాణ్యత లేకుండా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. ప్రజా పలనలో మున్సిపల్ కౌన్సిల్ ఏర్పడిన తర్వాత కేవలం రెండు నెలల్లోనే దెబ్బతిన్న రోడ్లు, డ్రైనేజీల మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఉపశమనం కల్పించామని పేర్కొన్నారు. ప్రస్తుతం పట్టణ అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ పారదర్శక పాలన అందిస్తున్నామని అన్నారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు రైతు పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని, వడ్ల కొనుగోళ్లు ప్రారంభమైన నాటి నుంచి ప్రతి కొనుగోలు కేంద్రాన్ని స్వయంగా సందర్శిస్తూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఎక్కడా కటింగ్స్ లేకుండా పారదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు జరుగుతున్నాయని, మరో వారం రోజుల్లో నియోజకవర్గ వ్యాప్తంగా కొనుగోలు ప్రక్రియ పూర్తవుతుందని వెల్లడించారు. బీఆర్ఎస్ నాయకులు ఆరోపణలు చేయడం తప్ప అభివృద్ధిపై మాట్లాడే స్థితిలో లేరని విమర్శించిన సురేష్ గౌడ్ గత ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతిపై బహిరంగ చర్చకు కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉందన్నారు. దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు ప్రజల ముందుకు వచ్చి చర్చకు సిద్ధపడాలని సవాల్ విసిరారు. ఆధారాలు లేకుండా ఎమ్మెల్యే విజయరమణారావుపై, కాంగ్రెస్ నాయకులపై అసత్య ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.పెద్దపల్లి పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలు కూడా వాస్తవాలను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ కౌన్సిలర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



# పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలి






-సన్‌ఫ్లవర్ కొనుగోళ్లకు వెంటనే అవసరమైన ఏర్పాట్లు చేయాలి
-గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో ధాన్యం చెల్లింపులు
-మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తి చేయాలి
-ధాన్యం కొనుగోళ్లపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మంత్రులు ఉత్తమ్‌కుమార్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు

తెహెల్కా న్యూస్ :

పంట అవశేషాల దహనంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.ఆదివారం ధాన్యం కొనుగోళ్లపై ఖమ్మం కలెక్టరేట్ నుంచి డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హైదరాబాద్ పౌర సరఫరాల సంస్థ కార్యాలయం నుంచి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, పౌరసరఫరాల శాఖ కమిషనర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షజిల్లా అధికారులు, పోలీస్ అధికారులు, పాల్గొన్నారు.

-డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ,

యాసంగి-2026 ధాన్యం కొనుగోళ్లను అనేక సవాళ్ల మధ్య కూడా విజయవంతంగా నిర్వహించిన పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి అభినందనలు తెలిపారు. ఈ ఏడాది భారీ స్థాయిలో వరి దిగుబడి వచ్చినప్పటికీ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇటీవల మంత్రివర్గం సన్‌ఫ్లవర్ పంట కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, ఇందుకు అవసరమైన ఏర్పాట్లు వెంటనే చేయాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని, అధికారులు సమర్థవంతంగా పనిచేస్తున్నారని డిప్యూటీ సీఎం ప్రశంసించారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించాలని సూచించారు.గతంలో రైతులకు ధాన్యం చెల్లింపులు నెలల తరబడి పెండింగ్‌లో ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యేవని, కానీ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వ పాలనలో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో చెల్లింపులు జరుగుతున్నాయని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా పంట అవశేషాలను పొలాల్లో కాల్చకుండా రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలని డిప్యూటీ సీఎం తెలిపారు. పంట అవశేషాల దహనం వల్ల వాయు కాలుష్యం పెరగడంతో పాటు అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు.ప్రతి గ్రామంలో టామ్‌టామ్ ద్వారా రాబోయే 15 నుంచి 30 రోజుల పాటువిస్తృత ప్రచారం నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. అవగాహన కార్యక్రమాల అనంతరం కూడా పంట అవశేషాలను కాల్చితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేయాలని సూచించారు.

-మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ,

మే చివరి నాటికి ధాన్యం కొనుగోలు 100 శాతం పూర్తయ్యేలా జిల్లా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. స్థానికంగా ఉండే హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి మంత్రులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. పౌరసరఫరాల శాఖ తరపున అవసరమైన ఖర్చులను రీయింబర్స్‌మెంట్ చేస్తామని తెలిపారు.100 శాతం పెండింగ్ రైస్ డెలివరీ పూర్తి చేసిన డిఫాల్ట్ రైస్ మిల్లర్ల నుంచి అండర్‌టేకింగ్ తీసుకుని ధాన్యం కేటాయింపు చేయాలని మంత్రి పేర్కొన్నారు.

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ,

మంత్రివర్గం సన్‌ఫ్లవర్ కొనుగోలుకు ఆమోదం తెలిపిందని, అవసరమైన చర్యలు వెంటనే చేపట్టాలని అన్నారు. చివరి గింజ వరకు పంట కొనుగోలు జరిగేలా చూడాలని, వరి కొయ్యలను కాల్చకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కాళిందిని జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్,జిల్లా మేనేజర్ శ్రీకాంత్ ,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి కాంగ్రెస్లో తలో దారి ఏం లేదురా పిసిసి అధ్యక్షు నీ జన్మదిన వేడుకలు

తెహెల్కా న్యూస్ :

కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు ఆదివారం వేరువేరుగా నిర్వహించడం మరోసారి గ్రూపు లు ఉన్నాయని బహిర్గతం అయింది. పార్టీ ఒకే నియోజకవర్గానికి చెందిన నాయకులు రెండు వేరువేరు కార్యాలయాలలో జన్మదిన వేడుకలు నిర్వహించారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలతో కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రూప్లు మరోసారి బయటపడ్డాయి. ఒకే పార్టీ, ఒకే నియోజకవర్గానికి చెందిన నాయకులు రెండు వేర్వేరు నియోజకవర్గ కార్యాలయాల్లో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షుడిగా ఏలే మల్లికార్జున్ నియామకమైన తర్వాత కామారెడ్డి పట్టణంలోని జీఆర్ కాలనీలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఇకపై అన్ని కార్యక్రమాలు అక్కడి నుంచి కొనసాగుతాయని స్పష్టం చేశారు. అయితే ఇప్పటి వరకు అనేక కార్యక్రమాలు వేర్వేరుగానే సాగుతూ ఉన్నాయి. వేళ్లపై లెక్కపెట్టే కార్యక్రమాలు మాత్రమే డీసీసీ కార్యాలయంలో జరిగాయి. ప్రస్తుతం టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినా వేర్వేరు నియోజకవర్గాల కార్యాలయాల్లో ఏర్పాటు చేయడంతో రెండు కార్యాలయాలు ఉంటాయా అని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు.ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ నివాసం వద్ద ఒకటి, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ గడ్డం చంద్రశేఖర్ రెడ్డి ఆఫీసు వద్ద ఒక కార్యాలయం ఏర్పాటు చేశారు. షబ్బీర్ అలీ ఇంటివద్ద కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఐరేని సందీప్, మరొక చోట టీపీసీసీ జనరల్ కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి నాయకత్వంలో జన్మదిన వేడుకలు జరిగాయి.



బంగారం ధరలు
MANEPALLY DIGITAL GOLD APP
GOLD & SILVER RATES
24 kt ₹ 1,59,060 10gms
22 kt ₹ 1,45,800 10gms
SILVER ₹ 2,95,000 1kg
Contact: 6309 111299 | 99120 10888

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

-15 ఏండ్ల తరువాత మళ్ళీ కలిసిన 2010-11 టెన్త్ క్లాస్ బ్యాచ్ స్నేహం
-కాలం మారింది.. వయసు పెరిగింది.. కానీ 'స్నేహం' మాత్రం అక్కడే ఆగింది!



తెహెల్కా న్యూస్ :

భూమి గుండ్రంగా ఉందో లేదో తెలియదు కానీ.. సరిగ్గా 15 ఏళ్ల క్రితం విడిపోయిన స్నేహాలు మాత్రం మళ్లీ ఒకే చోట కలిశాయి. మోటకొండూరు మండలం ముత్తిరెడ్డిగూడెం మానసా విద్యా మందిర్ ఉన్నత పాఠశాలకు చెందిన 2010-11 పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం అత్యంత కోలాహలంగా, భావోద్వేగాల మధ్య జరిగింది. మొదటగా బ్యాచ్ లో రోడ్డు ప్రమాదంలో మరణించిన మిత్రులు కంది శశిధర్ రెడ్డి, రావుల నాగరాజు ల చిత్రపటాలకు పులమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు విద్యార్థులంత కలిసి జ్యోతి జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమం ప్రారంభించారు.15 సంవత్సరాల సుదీర్ఘ కాలం తర్వాత క్లాస్‌మేట్స్ అందరూ ఒకే వేదికపైకి రావడంతో స్కూల్ రోజులు మళ్లీ కళ్లముందు కదలాడాయి.ఈ సమ్మేళనంలో విశేషం ఏమిటంటే.. ఎవరి జీవితాల్లో వాళ్లు ఉద్యోగాలు, వ్యాపారాలు, పెళ్లిళ్లతో బిజీగా ఉండి, సమాజంలో రకరకాల హోదాల్లో ఉన్నప్పటికీ.. ఇక్కడ మాత్రం అవన్నీ పక్కన పెట్టేశారు. మళ్లీ పాత రోజుల్లోకి వెళ్లిపోయి ఒకరినొకరు పేరు పేరునా పిలుచుకుంటూ.. ఆనాటి అల్లరి పనులు, క్లాస్ లీడర్ల గొడవలు, బెంచ్ వెనుక దాక్కుని తిన్న లంచ్ బాక్సుల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను స్మరించుకుంటూ, ఈ స్నేహం జీవితాంతం ఇలాగే కొనసాగాలని మిత్రులందరూ ఒకరికొకరు హత్తుకుని ప్రతినబూనారు. గత జ్ఞాపకాలు నెమరువేసుకుంటూ, ఏరా, ఒరేయ్ అనే పిలుపులతో మళ్ళీ చిన్న పిల్లలు గా మారిపోయి, జ్ఞాపకాల గుర్తుల కోసం సెల్ఫీలు దిగుతూ రోజంతా ఎంతో ఆనందంగా గడిపారు.ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నిమ్మ శేఖర్ రెడ్డి, సినియర్ ఉపాధ్యాయులు సామ భూపాల్ రెడ్డి,బిఎంఆర్ఎస్ అధినేత బొప్పిడి మల్లారెడ్డి,కరస్పాండ్ రాఘవేందర్ రెడ్డి ,ఎండీ మధార్, వెంకటేశం, సంతోష్,ఆనంద్,లత,నిర్మల,పూర్వ విద్యార్థులు రమేష్ రెడ్డి,లింగస్వామి,నాగరాజు, సతీష్,ఫయాజ్,సాయి, భగవాన్ రెడ్డి, నవీన్,పవన్,మదు, శశి, శ్రీకాంత్,లత,కల్యాణి, శ్రీలత,సోని, అఖిల, సౌజన్య,మౌనిక,శ్రీలత,తదితరులు పాల్గొన్నారు...

## సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో జాతీయ సోదరుల దినోత్సవం



తెహెల్కా న్యూస్ :
తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ సోదరుల దినోత్సవంను ఘనంగా నిర్వహించారు.జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు తమ అన్నదమ్ములను కానుకలతో సన్మానించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జీవితంలో సవాళ్లను ఎదుర్కొంటున్నప్పుడు, అన్నదమ్ముల సాన్నిధ్యం మనకు సాటిలేని స్థిరత్వాన్ని, మద్దతును, తోడును అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కే. కృష్ణా రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, సహాయ అధ్యక్షులు బొల్లం విజయ్,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు, ఉపాధ్యక్షులు ఎం. డి. యా కూబ్, వివిధ సంఘాల ప్రతినిధులు సింగం గంగాధర్, కండ్లె గంగాధర్, సింగం భాస్కర్, కే. సత్యనారాయణ,పబ్బా శివానందం, వొజ్జల బుచ్చి రెడ్డి, బి. రాజేశ్వర్,గంగము జలజ, సింగం పద్మ, బక్కశెట్టి లక్ష్మి, బొబ్బటి కరుణ,తదితరులు పాల్గొన్నారు.

## డివివోగా పదోన్నతి పొందిన శ్రీనివాస్ గౌడ్‌కు ఘన సన్మానం



తెహెల్కా న్యూస్ :
ఇల్లంతకుంట మండలంలో గతంలో ఎంపీడీఓగా విధులు నిర్వర్తించిన గున్నాల శ్రీనివాస్ గౌడ్ సిద్దిపేట జిల్లా విజిలెన్స్ అధికారి (డివివో)గా పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా ఆదివారం వల్లంపట్ల గౌడ సంఘం ఆధ్వర్యంలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దుబ్బాక సీడీపీఓ నాయిని ఎల్లయ్య, మండల గౌడ సంఘం అధ్యక్షుడు గజ్జెల రాజశేఖర్ గౌడ్, సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్, మాజీ సర్పంచ్ మేకల శ్రీనివాస్ యాదవ్, కట్ట నర్సింహా రెడ్డి, నాయిని ధర్మయ్య, నాయిని రమేష్, నేరెళ్ల శ్రీనివాస్, నాయిని మల్లేశం, పులి మల్లేశం, కీసరి రవి, నేరెళ్ల రాజు, కాసారపు పర్శరాములు, నాయిని మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలి



తెహెల్కా న్యూస్ :
ఆదివారం కామారెడ్డి జిల్లా మాచారెడ్డి మండలంలోని చుక్కాపూర్, లచ్చాపేట గ్రామాలను. అదనపు కలెక్టర్ విక్టర్ సందర్శించారు. అనంతరం మాచారెడ్డి గ్రామంలోని పీఏసీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పీపీసీ కేంద్రాన్ని జిల్లా సహకార అధికారి (డీసీవో)తో కలిసి పరిశీలించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.తదుపరి భిక్కనూర్‌లోని సప్తగిరి పీబీఆర్ ఇండస్ట్రీస్‌ను సందర్శించి మిల్లర్‌తో మాట్లాడి ఎలాంటి ఆలస్యం లేకుండా రోజుకు కనీసం 12 లారీల ధాన్యాన్ని అన్‌లోడ్ చేయాలని ఆదేశించారు. ధాన్యం నిల్వలు పెరగకుండా మిల్లింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు. ఈ సందర్శనలో సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా టి పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు





-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో

తెహెల్కా న్యూస్ :
రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని తెలంగాణ అమరవీరుల స్తూపం మహాత్మా గాంధీ విగ్రహం ఎదురుగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినోత్సవాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హమీద్ ఆధ్వర్యంలో భారీ కేకు కట్ చేసి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈసందర్భంగా మండల అధ్యక్షులు హమీద్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల దళిత గిరిజన మైనారిటీ ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీ అని అందులో భాగంగానే రాష్ట్ర అధ్యక్షునిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నియమించడం జరిగిందని తెలిపారు అందరికీ న్యాయం చేసే పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే అని ఒక ఎడ్లబండి నడవడానికి రెండు జోడేడ్లు ఎలా అవసరమో అలాగే ప్రభుత్వము పార్టీ నడవడానికి మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇద్దరు కలిసి రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో సంక్షేమ పథంలో సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడంలో జోడి ఎడ్ల లాగా పని చేస్తూ ఉన్నారు రాబోయే 10 సంవత్సరాల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకే పట్టం కట్టే విధంగా కృషి చేస్తున్న మహేష్ కుమార్ గౌడ్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లకు భగవంతుడు ఆశీస్సులు అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన కోరుతున్నట్లు తెలిపారు ఇట్టి కార్యక్రమంలో బీసీ సెల్ మండల అధ్యక్షులు గుర్రం రాజా గౌడ్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎడబోయిన ప్రభాకర్ కొత్తపెల్లి డైరెక్టర్ హజం కొత్తపెల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మేడ భాస్కర్ నర్మల గ్రామ శాఖ అధ్యక్షులు గేరిగంటి నరసింహులు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు సింగల్ విండో డైరెక్టర్ మల్యాల రాజ్ వీర్ మేజర్ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ అక్క పెల్లి బాలయ్య కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బంగ్లా రాజు గౌడ్ సోషల్ మీడియా ఇంచార్జ్ గౌరీ శంకర్ యూత్ విభాగం అధ్యక్షులు దేశెట్టి రాజశేఖర్ నాయకులు శనిగరపు నరేష్ వర్మ ఇందిరమ్మ కమిటీ మెంబర్ లక్కము నాంపల్లి వేషాల ఎంకటి మరియు లక్కం బాబు తదితరులు పాల్గొన్నారు.

# శేరీలగ్రామప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేశారు





-కొవిరిశెట్టి నరేందర్ గుప్తా

తెహెల్కా న్యూస్ :
శ్రీ మహాలక్ష్మి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వెల్దుర్తి వారి ఆధ్వర్యంలో మండల పరిధి శేరీల గ్రామంలో ఆదివారం శ్రీ మహాలక్ష్మి మల్టీస్పెషల్టి హాస్పిటల్ వ్యవస్థాపకుడు నరేందర్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య బృందం వందలాదిమంది ప్రజలకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడారు. ప్రజా ఆరోగ్య సమస్యల పరిష్కారం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. వందలాది మంది పేద ప్రజలు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఉపయోగించుకునేలా చేయడం ప్రజల వృద్ధుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకొని ఉచిత సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆయన తెలిపారు. వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో వచ్చిన ప్రజానీకానికి అనుభవాగ్నులైన డాక్టర్ల చేత ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులను కూడా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి వాటర్ సౌకర్యం కూడా కల్పించడం జరిగిందన్నారు.

# న్యాయ కళాశాల సాధన సదస్సు విజయవంతం





-అధిక సంఖ్యలో తరలివచ్చిన ఆదివాసి గ్రామాలకు...
-చట్టాలు జీవోలు పరిరక్షణకు ఆదివాసి యువత కథం తొక్కలని జీఎస్పీ పిలుపు...

తెహెల్కా న్యూస్ :
వాజేడు మండల కేంద్రంలోని ఏ కళాశాల సాధన సదస్సు , భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు చేయాలని,ఎన్నో ఏళ్లగా గొండ్వానా సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో అనేక కార్యక్రమాలు చేపడుతున్న క్రమంలో.మే 24న వాజేడు మండల రైతు వేదికలో న్యాయ కళాశాల సాధన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సదస్సుకి ముఖ్య అతిథులుగా గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు పాయం సత్యనారాయణ, రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి,ముర్రం వీరభద్రం,ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కొరస నర్సింహమూర్తి,వాసం నాగరాజు, పూసూరు దబ్బకట్ల సుమన్,చింతా సర్వేష్, ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ న్యాయ కళాశాల సాధన సదస్సుకి ములుగు జిల్లా అధ్యక్షులు పూనెం ప్రతాప్ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.న్యాయ కళాశాల ఏర్పాటు కోసం గోండ్వానా సంక్షేమ పరిషత్ సోంది వీరయ్య ఆధ్వర్యంలో అనేక పోరాటల ఫలితంగా అనాడు 3 జీవో వచ్చిందని,3 జీవో వల్ల ఏజెన్సీ ప్రాంతంలో వంద శాతం ఉద్యోగాలు ఆదివాసులకే వచ్చాయని అన్నారు. అలాంటి జీవో గిరిజనేతరుల కుట్రలతో కోల్పోయామని తెలిపారు.అలాగే 1/70 చట్టం ఏజెన్సీ ప్రాంతాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయకుండా ఈ ప్రభుత్వాలు ఆదివాసుల పై దండయాత్ర చేస్తున్నారని,ఏజెన్సీ భూములు గిరిజనేతరులకు దార దత్తం తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.ఏజెన్సీ ఖనిజ సంపదంత దోచుకు తింటూ ఆదివాసి ప్రజలకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు. ఇదంతా జరగకుండా మన ప్రాంత వనరులను మన 100% రిజర్వేషన్ కోల్పోకుండా కాపాడుకోవాలంటే, భద్రాచలం కేంద్రంగా న్యాయ కళాశాల ఏర్పాటు జరగాలని అన్నారు. న్యాయ కళాశాల ఏర్పాటు జరిగితే ఏజెన్సీ ప్రాంతంలోని ఆదివాసి యువత విద్యారంగంలో ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని, అలాగే ఏజెన్సీ ప్రాంత చట్టాల జీవోలు పరిరక్షించుకునే అవకాశం యువతకు ఉంటుందని వారు అన్నారు.ముందు ముందు న్యాయ కళాశాల సాధన కొరకు జిల్లాల వ్యాప్తంగా కార్యక్రమాలు చేపడతామని ఈ తరుణంలో తెలిపారు.ఈ న్యాయ కళాశాల సాధన సదస్సులకు పూర్తి మద్దతుగా అన్ని సంఘాలు నిలుస్తాయని వారు తెలిపారు.అనంతరం గోండ్వనా సంక్షేమ పరిషత్,ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి జజ్జరి సత్యనారాయణ, కార్యదర్శి మొడెం జనార్ధన్,కార్యదర్శి నవీన్,ఎన్నుకోవడం జరిగింది. వాజేడు మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షుడు పద్దం సుధాకర్, ఉపాధ్యక్షులు కనితి ప్రవీణ్, కార్యదర్శి కారం రాజబాబు, కురుస అనిల్, ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎ ఏన్ ఎస్ జిల్లా అధ్యక్షుడు కుంజ మహేష్,ఆదివాసీ నాయకులు బోదేబోయిన సురేష్, కృష్ణాపురం, గొల్లగూడెం, చెరుకూరు, గుమ్మడిదొడ్డి, మొట్ల గూడెం, పెనుగోలు, జంగాలపల్లి, కొంగాల, వాజేడు గ్రామాల ఆదివాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# క్రీడలు

# బిజినెస్

## మేము ముంబై ఇండియన్స్ గెలువాలనే కోరుకుంటున్నాం -శ్రేయస్ అయ్యర్



తప్పక గెలవాల్సిన పోరులో పంజాబ్ గెలిచి నిలిచింది. శ్రేయస్ అయ్యర్ సూపర్ సెంచరీ (101) చేసి కేవలం 18 ఓవర్లలోనే లక్నో సూపర్ జెయింట్స్ ను ఓడించాడు. మహమ్మద్ షమీ బౌలింగ్‌లో ఆరంభంలోనే వికెట్లు కోల్పోయిన పంజాబ్ జట్టును కెప్టెన్ అయ్యర్ చివరి వరకు ముందుండి నడిపించాడు. ఈ విజయంతో పంజాబ్ కింగ్స్ ఆరు మ్యాచ్‌ల పరాజయ పరంపరకు తెరదించి, ప్లేఆఫ్ రేసులో నిలిచింది. ఈ క్రమంలో శ్రేయాస్ అయ్యర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐపీఎల్‌లో ఈ సంవత్సరం తన ప్రదర్శన సంతృప్తి నిచ్చిందన్నారు. జట్టుకు కీలక సమయంలో గెలుపునందించడం గర్వంగా ఉందని పేర్కొన్నాడు. ఓటమి పరంపరకు బ్రేక్ వేసినందుకు ఆయన ఆనందం వ్యక్తం చేశారు పీబీకేఎస్ బౌలర్లు అద్భుతంగా రాణించారని ప్రశంసించాడు. ఇక ప్లేఆఫ్స్‌కు చేరాలంటే మా ఆశలన్నీ ముంబయి-రాజస్థాన్ రాయల్స్ మ్యాచ్‌పై ఆధారపడి ఉందన్నారు. మా అభిమానులు ముంబైకి మద్దతుగా నిలవాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా ఒమర్జాయ్, చాహల్‌లను ప్రశంసించారు. ఒత్తిడితో కూడిన ఈ మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లను మానసికంగా తాజాగా ఉంచడానికి కారణం ఎవరికి ఉపదేశాలు ఇవ్వకుండా ప్రశాంతంగా ఎవరి పని వారు చేసుకున్నామని తెలిపాడు. కాగా, 14 మ్యాచ్‌లు ఆడిన పంజాబ్15 పాయింట్లతో నాలుగో స్థానంలో ఉంది. నేటి మ్యాచ్‌లో ఒకవేళ రాజస్థాన్ రాయల్స్ ముంబై ఇండియన్స్‌పై గెలిస్తే ఎలాంటి సమీకరణాలకు సంబంధం లేకుండా పంజాబ్ ఇంటిబాట పట్టాల్సిందే. అప్పుడు ఆర్ఆర్ 16 పాయింట్లతో నాలుగో స్థానంలో నిలుస్తుంది.

## టీ20 కెప్టెన్సీ రేసులో తిలక్!

-సూర్యను తప్పించాలని చూస్తున్న సెలెక్టర్లు



టీమిండియా యంగ్ బ్యాటర్, హైదరాబాదీ తిలక్ వర్మ భారత జట్టు టీ20 కెప్టెన్సీ రేసులోకి వచ్చాడు. పేలవ ఫామ్‌లో ఉన్న ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను తప్పించి కొత్త వ్యక్తికి కెప్టెన్సీ అప్పగించాలని సీనియర్ సెలెక్షన్ కమిటీ భావిస్తోంది. రేసులో సీనియర్లు శ్రేయస్ అయ్యర్, శుభ్‌మన్ గిల్‌తో పాటు అనూహ్యంగా తిలక్ వర్మ పేరు కూడా వినిపిస్తోంది. అయితే, కెప్టెన్సీ మార్పు నిర్ణయాన్ని బీసీసీఐ పెద్దలు హెడ్ కోచ్ గంభీర్‌కు అప్పగించినట్టు తెలుస్తోంది. దాంతో సూర్య భవిష్యత్తు ఇప్పుడు పూర్తిగా గంభీర్ చేతుల్లోకి వెళ్లింది. సూర్యను కెప్టెన్సీ నుంచి తప్పించాలని చూస్తున్న సెలెక్షన్ కమిటీ కనీసం బ్యాటర్‌గా కూడా అతడిని తుది జట్టులో కొనసాగించేందుకు ఇష్ట పడటం లేదని బోర్డు వర్గాలు చెబుతున్నాయి. కానీ, గంభీర్‌తో సూర్యకు ఉన్న సాన్నిహిత్యం కారణంగా తుది నిర్ణయాన్ని హెడ్ కోచ్ విచక్షణకే వదిలేయాలని బోర్డు పెద్దలు భావిస్తున్నారు. 2028 ఒలింపిక్స్‌ను దృష్టిలో ఉంచుకుని సెలెక్టర్లు దీర్ఘకాలిక ప్రణాళికలు రచిస్తుండటంతో సూర్య స్థానం ప్రశ్నార్థకంగా మారింది. ఒకవేళ గంభీర్ సెలెక్టర్ల నిర్ణయానికి మద్దతు తెలిపి సూర్యను పక్కన పెడితే.. కొత్త కెప్టెన్ రేసులోకి శ్రేయస్ , గిల్, తిలక్ పేర్లు వచ్చే అవకాశం ఉంది. శ్రేయస్, గిల్ రేసులో ముందున్నారు. అయితే, శ్రీలంక వేదికగా జరగబోయే భారత్-ఏ ట్రై సిరీస్‌కు కెప్టెన్‌గా ఎంపికైన హైదరాబాదీ తిలక్ పేరు కూడా ప్రస్తుతం సెలెక్టర్ల పరిశీలనలో ప్రముఖంగా వినిపిస్తోంది.

## వస్తోంది టీజీ20 లీగ్

-8 ఫ్రాంచైజీలను ప్రకటించిన హెచ్‌సీఏ

-అత్యధికంగా రూ. 7.5 కోట్లు పలికిన హైదరాబాద్ జట్టు




తెలంగాణ క్రికెట్‌లో సరికొత్త అధ్యాయం మొదలవనుంది. ఐపీఎల్ తరహాలో హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) శ్రీకారం చుట్టిన టీజీ20 లీగ్ జూన్ 20న మొదలవనుంది. టోర్నీలో పాల్గొనే ఎనిమిది వ్యవస్థాపక ఫ్రాంచైజీలను హెచ్‌సీఏ శనివారం అధికారికంగా ప్రకటించింది. ఒక్కో ఫ్రాంచైజీకి రూ. 3 కోట్ల ప్రారంభ ధరతో మొదలైన బిడ్డింగ్ ప్రక్రియలో అత్యధికంగా రూ. 7.50 కోట్లు బిడ్ చేసిన ఉషోదయ సంస్థ హైదరాబాద్ ఫ్రాంచైజీని సొంతం చేసుకుంది. రంగారెడ్డి జట్టును బూరుగు ఇన్‌ఫ్రా/ప్రణవ సంస్థ రూ. 7.20 కోట్లకు, వరంగల్ టీమ్‌ను బైన్ గ్లోబల్ రీసోర్సెస్ రూ. 6.55 కోట్లకు, మెదక్‌ను భృంద ఇన్‌ఫ్రా రూ. 6.33 కోట్లకు కొనుగోలు చేశాయి. నల్లగొండ ఫ్రాంచైజీని కిషోర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ (రూ. 5.06 కోట్లు), కరీంనగర్ జట్టును ఈఐపీఎల్ గ్రూప్-తిబరుమాల్ (రూ. 4.57 కోట్లు) దక్కించుకోగా.. మహబూబ్‌నగర్ జట్టును వీరభద్ర స్టీల్స్ (రూ. 4.50 కోట్లు), ఖమ్మం ఫ్రాంచైజీని అన్విత గ్రూప్ (రూ. 4.44 కోట్లు) దక్కించుకున్నాయి. ఈ 8 ఫ్రాంచైజీలను హెచ్‌సీఏ ఐదేళ్ల కాలానికి కేటాయించింది. ఆయా ఫ్రాంచైజీ ప్రతీ ఏటా బిడ్ మొత్తాన్ని చెల్లించాల్సి ఉంటుంది. ఫలితంగా తొలి ఏడాదే హెచ్‌సీఏ ఖజానాలో రూ. 46.15 కోట్లు చేరాయి. జూన్ 7న క్రికెటర్ల వేలం నిర్వహించి అదే నెల 20న లీగ్ ప్రారంభించాలని హెచ్‌సీఏ నిర్ణయించింది. జులై 11న ఫైనల్ షెడ్యూల్ చేసింది. టోర్నీ మ్యాచ్‌లు స్టార్ స్పోర్ట్స్ తెలుగు చానెల్, జియో హాట్ స్టార్ ఓటీటీలో ప్రత్యక్ష ప్రసారం అవుతాని నిర్వహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్‌సీఏ అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్, జీవన్‌రెడి, లీగ్‌జీసీ చైర్మన్ ఆగంరావు పాల్గొన్నారు. కాగా, ఈ కార్యక్రమానికి అధికారిక ఆహ్వానం అందకపోవడంపై పలువురు హెచ్‌సీఏ క్లబ్ సభ్యులు అసహనం వ్యక్తం చేశారు.

## ఎక్స్ఛేంజ్ రేట్లలో ప్రభుత్వం జోక్యం చేసుకోదు

-కేంద్ర మంత్రి పీయూష్ గోయల్



ఎక్స్ఛేంజ్ రేట్లలో ప్రభుత్వం జోక్యం చేసుకోలేదని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖల మంత్రి పీయూష్ గోయల్ స్పష్టంచేశారు. రూపాయి పతనాన్ని అడ్డుకట్ట వేయడానికి కేంద్రం తీసుకుంటున్న చర్యలపై ఆయన పై విధంగా స్పందించారు. అంతర్జాతీయ పరిణామాలు, మార్కెట్ పరిణామాల ఆధారంగా కరెన్సీలు ట్రేడింగ్ అవుతాయి తప్పా..దీంట్లో జోక్యం చేసుకునేది లేదని చెప్పారు. ఎగుమతులను ప్రోత్సహించడానికి కేంద్రం అన్ని విధాలుగా కృషి చేస్తున్నదని, ఇదే సమయంలో దిగుమతులను నియంత్రించడానికి కూడా చర్యలు తీసుకుంటుందన్న ఆయ న.. దేశీయ పెట్టుబడులను ప్రోత్సహించడం తమ లక్ష్యమన్నారు.

## లాభాల్లో దివీస్ -ఫార్మా సంస్థ




ఫార్మా సంస్థ దివీస్ ల్యాబ్ అంచనాలకుమించి రాణించింది. మార్చితో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ రూ.751 కోట్ల నికర లాభాన్ని గడించింది. కిందటేడాది నమోదైన లాభంతో పోలిస్తే 13 శాతం వృద్ధి కనబరిచింది. కంపెనీ ఆదాయం ఏడాది ప్రాతిపదికన 9.5 శాతం ఎగబాకి రూ.2,831 కోట్లకు చేరుకున్నది. మరోవైపు, గడిచిన ఆర్థిక సంవత్సరానికిగాను రూ.30 తుది డివిడెండ్‌ను ప్రకటించింది.

## జియో ఐపీవో వాయిదా

-పశ్చిమాసియాలో ఉద్రిక్త పరిస్థితులే కారణం..




దేశీయ ఐపీవో స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద ఐపీవోకి సిద్ధమవుతున్న ముకేశ్ అంబానీ ఈ నిర్ణయాన్ని వాయిదావేసుకున్నట్లు తెలుస్తున్నది. గత కొన్ని నెలలుగా వాయిదాపడుతూ వచ్చిన డిజిటల్ సేవల సంస్థ జియో ఐపీవో మళ్లీ వాయిదాపడినట్లు తెలుస్తున్నది. పశ్చిమాసియాలో నెలకొన్న ఉద్రిక్తత పరిస్థితుల కారణంగా అంతర్జాతీయంగా రాజకీయ భౌగోళిక పరిస్థితులు, మార్కెట్లలో అస్థిరత వల్ల ఐపీవోపై ఇంకా తుది నిర్ణయం తీసుకోలేకపోతున్నది. దేశీయ స్టాక్ మార్కెట్ల పతనం, మూలధన పెట్టుబడులు తరలిపోతుండటంతో బహుళ వ్యాపారం నిర్వహిస్తున్న రిలయన్స్ ఈ ఐపీవోపై నిర్ణయం తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నది. ప్రస్తుతం నెలకొన్న ఇబ్బందికర పరిస్థితులు తీవ్ర స్థాయిలో ప్రతికూల ప్రభావం చూపుతాయన్న అంచనా, పెట్టుబడుల రాబడులపై కూడా ప్రభావం చూపుతాయన్న అనుమానం సంస్థలో నెలకొన్నది. దేశీయ ఐపీవో స్టాక్ మార్కెట్ చరిత్రలో అతిపెద్ద ఐపీవోకి సిద్ధమవుతున్న ముకేశ్ అంబానీ ఈ నిర్ణయాన్ని వాయిదావేసుకున్నట్లు తెలుస్తున్నది. అయినప్పటికీ ఈ ఐపీవోపై స్టాక్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీకి దరఖాస్తు చేసుకోవాలని యోచిస్తున్నట్టు కంపెనీకి సంబంధించిన ఉన్నత వర్గాలు సూచనప్రాయంగా చెప్పారు.

## ఇక వారం వారం క్రెడిట్ స్కోర్ అప్‌డేట్

-నలుగురి వరకు నామినీలు




ఫ్లోటింగ్ వడ్డీ రేటుపై తీసుకున్న రిటైల్ రుణాలను ఇక ఎలాంటి పెనాల్టీలు, చార్జీలు లేకుండా ముందుగానే చెల్లించవచ్చు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మంజూరైన లేదా రెన్యువల్ చేసిన గృహ మారుతున్న రుణ నిబంధనలు. రుణాల మంజూరు, క్రెడిట్ స్కోరు, నామినేషన్లకు సంబంధించి పలు కొత్త మార్పులు చోటు చేసుకుంటున్నాయి. దీనికి సంబంధించి 'ఏప్రిల్ 1 రీసెట్' పేరుతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ) ఇప్పటికే మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ కొత్త మార్పుల్లో కొన్ని గత ఏడాది నవంబరు నుంచి అమల్లోకి రాగా మరికొన్ని ఈ ఏడాది జూలై మధ్య నుంచి అమల్లోకి రానున్నాయి. రుణ చెల్లింపుల్లో మార్పులు: ఫ్లోటింగ్ వడ్డీ రేటుపై తీసుకున్న రిటైల్ రుణాలను ఇక ఎలాంటి పెనాల్టీలు, చార్జీలు లేకుండా ముందుగానే చెల్లించవచ్చు. ఈ ఏడాది జనవరి 1 నుంచి మంజూరైన లేదా రెన్యువల్ చేసిన గృహ, వ్యక్తిగత, విద్య, కార్ల రుణాలకు ఇది వర్తిస్తుంది. చేతిలో డబ్బులున్నా ముందుగా చెల్లిద్దామంటే ఫోర్ క్లోజర్ చార్జీల పేరుతో బ్యాంకులు, ఆర్థిక సంస్థలు ఇప్పటి వరకు రుణ గ్రహీతలను నిరాశ పరిచేవి. ఈ మార్పుతో ఈ ఫోర్‌క్లోజర్ చార్జీలకు పూర్తిగా ఫుల్‌స్టాప్ పడింది. ఈ సౌలభ్యంతో రుణ గ్రహీతలు ఎలాంటి అదనపు చార్జీలు లేకుండానే తమ రుణాలు ముందుగానే చెల్లించి వడ్డీల భారం తగ్గించుకునే అవకాశం ఏర్పడింది. ఇది రుణగ్రహీతల ప్రవర్తనను కూడా మార్చివేస్తుందని భావిస్తున్నారు. దీనివల్ల ఏర్పడే సౌలభ్యాలేమిటంటే..మిగులు నిధులు ఉన్నప్పుడు అప్పులు త్వరగా తీర్చేసే అవకాశం. వడ్డీ చెల్లింపుల భారం తగ్గించుకునే సౌలభ్యం బోనసలు, ఆకస్మిక లాభాలను మరింత సమర్థవంతంగా ఉపయోగించుకునే అవకాశం. క్రెడిట్ స్కోరు మార్పులు. ప్రస్తుతం క్రెడిట్ డేటా రిపోర్టింగ్, క్రెడిట్ స్కోరు అప్‌డేషన్స్ నెలకు ఒకసారి జరుగుతున్నాయి. ఈ ఏడాది జూలై 1 నుంచి ఈ రెండు విషయాలు వారానికి ఒకసారి అప్‌డేట్ అవుతాయి. రీపేమెంట్ల ప్రభావం క్రెడిట్ స్కోరుపై త్వరగా ప్రతిఫలిస్తుంది. రుణ చెల్లింపులు ఆలస్యమైనా, చెల్లించలేకపోయినా ఆ ప్రభావం కూడా త్వరగా క్రెడిట్ స్కోరును ప్రభావితం చేస్తుంది. రుణ బకాయిలను ఎప్పటికప్పుడు చెల్లించే వారి క్రెడిట్ స్కోరు మరింత త్వరగా మెరుగుపడుతుంది.ఒక ఈఎంఐ చెల్లింపు ఆలస్యమైనా, అది వారం రోజుల్లోనే ఆయా వ్యక్తుల క్రెడిట్ స్కోరును దెబ్బతీస్తుంది.

తెహెల్కా
సోమవారం ,25 మే, 2026

# విజయ్ దేవరకొండ 'రౌడీ జనార్ధన'లో 'కన్నప్ప' బ్యూటీ స్పెషల్ సాంగ్



టాలీవుడ్ రౌడీ బాయ్ విజయ్ దేవరకొండ, టాలెంటెడ్ డైరెక్టర్ రవి కిరణ్ కోలా కాంబినేషన్‌లో వస్తున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ 'రౌడీ జనార్ధన'. ప్రముఖ నిర్మాత దిల్ రాజు భారీ బడ్జెట్‌తో ఈ సినిమాను నిర్మిస్తుండగా.. ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కు సంబంధించి తాజాగా ఫిల్మ్‌నగర్ వర్గాల్లో ఒక ఇంట్రెస్టింగ్ న్యూస్ తెగ హల్‌చల్ చేస్తోంది. ఈ సినిమాలో మాస్ ఆడియన్స్‌ను ఊపేసే ఒక అదిరిపోయే స్పెషల్ సాంగ్ ఉండబోతోందట. దర్శకుడు రవి కిరణ్ ఈ పాట కోసం ఒక పవర్‌ఫుల్ సిచువేషన్‌ను సిద్ధం చేయగా, అందులో విజయ్ పక్కన స్టెప్పులేసేందుకు 'కన్నప్ప' ఫేమ్ బ్యూటీ ప్రీతి ముకుందన్‌ను సంప్రదించినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమెతో చర్చలు నడుస్తున్నాయని, అంతా అనుకూలిస్తే రౌడీ హీరోతో కలిసి ప్రీతి ముకుందన్ మాస్ డ్యాన్స్‌తో థియేటర్లలో రచ్చ చేయడం ఖాయమని అంటున్నారు. ఈ సినిమాపై అంచనాలు పెంచే మరో క్రేజీ అప్‌డేట్ ఏంటంటే.. టాలీవుడ్ యాంగ్రీ మ్యాన్, సీనియర్ హీరో రాజశేఖర్ ఈ చిత్రంలో ఒక అత్యంత కీలకమైన పాత్రలో నటిస్తున్నారు. ఆయన క్యారెక్టర్‌ను మునుపెన్నడూ చూడని విధంగా, ఎంతో వైవిధ్యంగా డిజైన్ చేశారట. ముఖ్యంగా రాజశేఖర్ సరికొత్త లుక్ ఈ సినిమాకే పెద్ద హైలైట్‌గా నిలుస్తుందని ఇండస్ట్రీ టాక్. మహానటి కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ప్రస్తుతం ఓ వైపు 'రణబాలి' సినిమా చేస్తూనే, మరోవైపు ఈ 'రౌడీ జనార్ధన' చిత్రంతో బాక్సాఫీస్ వద్ద సాలిడ్ కమర్షియల్ సక్సెస్ అందుకోవాలని విజయ్ దేవరకొండ పూర్తి కసిగా ఉన్నాడు.

# తెలుగు సినీ పరిశ్రమలో విషాదం

## -ప్రముఖ పంపిణీదారుడు బి. హరి కన్నుమూత



తెలుగు సినిమా రంగంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. నెల్లూరుకు చెందిన ప్రముఖ సినీ పంపిణీదారుడు, డబ్బింగ్ చిత్రాల నిర్మాత బి. హరి ఆదివారం ఉదయం హైదరాబాద్‌లో గుండెపోటుతో కన్నుమూశారు. ఆయన వయసు 47 సంవత్సరాలు. దాదాపు రెండు దశాబ్దాలుగా తెలుగు సినీ పరిశ్రమలో పంపిణీ రంగంలో కీలక పాత్ర పోషించిన హరి ఆకస్మిక మరణం ఇండస్ట్రీ వర్గాలను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది. తెలుగు సినిమా పంపిణీ రంగంలో బి. హరి తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థలైన వైజయంతి మూవీస్, శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్, అన్నపూర్ణ స్టూడియోస్, శ్రేష్ఠ మూవీస్ నిర్మించిన అనేక చిత్రాలను ఆయన నెల్లూరు ప్రాంతంలో పంపిణీ చేశారు. తన వ్యాపార నైపుణ్యం, సినీ రంగంపై ఉన్న అవగాహనతో పంపిణీ రంగంలో విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. హరి సినీ ప్రయాణం కూడా ఎంతో ఆసక్తికరంగా సాగింది. మొదట చెన్నైలో తెలుగు సినిమాలను హైర్ ప్రాతిపదికన ప్రదర్శిస్తూ పంపిణీ రంగంలో అడుగుపెట్టారు. అనంతరం 2006లో దర్శకుడు వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో, హీరో రామ్ నటించిన 'దేవదాస్' చిత్రాన్ని తమిళనాడులో విడుదల చేసి తన ప్రయాణాన్ని మరింత విస్తరించారు. అప్పటి నుంచి గత ఇరవై సంవత్సరాల్లో వందలాది సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకువచ్చారు.

# అప్పట్లో 'వాకా వాకా' -ఇప్పుడు 'డాయ్ డాయ్'



సరికొత్త ఫిఫా వరల్డ్ కప్ యాంథమ్‌తో దుమ్మురేపుతున్న షకిరా! ఫుట్‌బాల్ ప్రేమికులకు, పాప్ మ్యూజిక్ అభిమానులకు అదిరిపోయే అప్‌డేట్ వచ్చేసింది. 2010 ఫిఫా వరల్డ్ కప్‌లో "వాకా వాకా" పాటతో ప్రపంచాన్ని ఊపేసిన కొలంబియన్ పాప్ స్టార్ షకిరా, ఇప్పుడు మరోసారి ఫుట్‌బాల్ మైదానాన్ని షేక్ చేయడానికి సరికొత్త యాంథమ్‌తో సిద్ధమైంది. ప్రముఖ ఆఫ్రోబీట్స్ ఐకాన్ బర్నా బాయ్‌తో కలిసి ఆమె పాడిన ఫిఫా వరల్డ్ కప్ 2026 అధికారిక ఆల్బమ్ సాంగ్ "డాయ్ డాయ్" సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. హన్నా లక్స్ డేవిస్ దర్శకత్వంలో మియామీలో అద్భుతంగా చిత్రీకరించిన ఈ హై-వోల్టేజ్ మ్యూజిక్ వీడియోలో ఫుట్‌బాల్ దిగ్గజాలు లియోనెల్ మెస్సీ, కిలియన్ ఎంబాప్పే, ఎర్లింగ్ హాలాండ్ వంటి వారు కనిపిస్తూ "మేము సిద్ధం" అంటూ ఎనర్జిటిక్‌గా ఎంట్రీ ఇచ్చారు. ఈ వీడియోలో డియెగో మారడోనా, క్రిస్టియానో రొనాల్డో, డేవిడ్ బెక్హాం, కాకా వంటి లెజెండ్స్‌కు సంబంధించిన పాత క్లిప్స్‌ను చూపిస్తూ షకిరా వారికి ప్రత్యేక నివాళి అర్పించింది. థీమ్ దుస్తులలో డ్యాన్సర్లతో కలిసి షకిరా వేసిన స్టెప్పులు నెటిజన్లను విపరీతంగా ఆకట్టుకుంటున్నాయి. ఫిఫా గ్లోబల్ సిటిజన్ ఎడ్యుకేషన్ ఫండ్ మద్దతుగా ఒక గొప్ప సామాజిక లక్ష్యంతో విడుదలైంది.

# రాయలసీమ యాసలో అఖిల్ కొత్త ప్రయోగం-'లెనిన్'తో భారీ హిట్‌పై ఫుల్ ఫోకస్



అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'లెనిన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి .అక్కినేని యువ హీరో అఖిల్ ప్రస్తుతం తన కెరీర్‌లో అత్యంత కీలకమైన ప్రాజెక్ట్‌గా భావిస్తున్న 'లెనిన్' సినిమాతో బిజీగా ఉన్నాడు. దర్శకుడు మురళీ కిషోర్ అబ్బూరి (నందు) తెరకెక్కిస్తున్న ఈ చిత్రం ఇప్పటికే సినీ వర్గాల్లో ఆసక్తిని పెంచుతోంది. ఇటీవల విడుదలైన టీజర్ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన అందుకోవడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. ఈ చిత్రం ప్రత్యేకత ఏమిటంటే, కథ మొత్తం రాయలసీమ బ్యాక్‌డ్రాప్ నేపథ్యంలో సాగనుండటం. ముఖ్యంగా చిత్తూరు ప్రాంత జీవనశైలి, అక్కడి పరిస్థితులు, స్థానిక సంస్కృతిని ప్రధానంగా చూపించనున్నట్లు తెలుస్తోంది. కథలోని పాత్రల సహజత్వాన్ని ప్రేక్షకులకు దగ్గర చేయాలనే ఉద్దేశంతో దర్శకుడు యాసకు కూడా ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని సమాచారం. సినిమాలో ప్రధాన పాత్రల సంభాషణలు పూర్తిగా రాయలసీమ యాసలోనే ఉండనున్నాయి. ముఖ్యంగా అఖిల్ పాత్రకు కూడా అదే తరహా డైలాగ్ డెలివరీ ఉండబోతోందట. టీజర్‌లో అఖిల్ వాయిస్ కొంత భిన్నంగా అనిపించినా, సినిమాలో మాత్రం ఆయన స్వరానికే రాయలసీమ యాసను జోడించేలా ప్రత్యేకంగా వర్క్ చేస్తున్నారని తెలుస్తోంది. ఇప్పటివరకు తన కెరీర్‌లో ఎక్కువగా క్లాస్, అర్బన్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించిన అఖిల్‌కు ఇది పూర్తిగా కొత్త ప్రయోగంగా భావిస్తున్నారు. రాయలసీమ యాసలో డైలాగ్స్ చెప్పడం, స్థానిక భాషా శైలిని అలవాటు చేసుకోవడం వంటి అంశాలపై అఖిల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు సమాచారం. ఈ చిత్రంలో అందాల భామ భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్‌గా నటిస్తోంది. అఖిల్-భాగ్యశ్రీ జంట మధ్య వచ్చే ప్రేమ సన్నివేశాలు సినిమాలో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చాలా సహజంగా వచ్చిందని, ముఖ్యంగా ఎమోషనల్ మరియు లవ్ ట్రాక్ ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుందని సమాచారం. ఇక అఖిల్ ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నట్లు తెలుస్తోంది. గత చిత్రాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోవడంతో 'లెనిన్' ద్వారా బలమైన కంబ్యాక్ ఇవ్వాలనే లక్ష్యంతో ఉన్నారని సినీ వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే సినిమా అవుట్‌పుట్ పట్ల చిత్రబృందం కూడా చాలా నమ్మకంగా ఉన్నట్లు తెలుస్తోంది. టీజర్‌తోనే సినిమాపై ఆసక్తి పెంచిన 'లెనిన్, విడుదల తర్వాత అఖిల్ కెరీర్‌లో కీలక మలుపు తీసుకురావచ్చని అభిమానులు భావిస్తున్నారు. మరి ఈ సినిమాతో అఖిల్ తనకు కావాల్సిన సక్సెస్ అందుకుంటాడా లేదా అనేది చూడాలి.

# 'టాక్సిక్'లో భారీ ట్విస్ట్ లీక్ చేసిన యష్

## -కియారా,నయనతార పాత్రలు షాకివ్వనున్నాయా




కన్నడ స్టార్ హీరో యష్ నటించిన 'కేజీఎఫ్' ఫ్రాంచైజీ భారతీయ బాక్సాఫీస్‌ను ఏ స్థాయిలో కుదిపేసిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. రాకీ భాయ్ పాత్రతో దేశవ్యాప్తంగా విపరీతమైన క్రేజ్ సంపాదించుకున్న యష్, ఇప్పుడు దాదాపు మూడేళ్ల గ్యాప్ తర్వాత మరో భారీ పాన్-ఇండియా ప్రాజెక్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రస్తుతం ఆయన నటిస్తున్న 'టాక్సిక్' సినిమా ఇప్పటికే సినీ వర్గాల్లో భారీ అంచనాలను సృష్టిస్తోంది. ప్రముఖ దర్శకురాలు గీతూ మోహన్ దాస్ తెరకెక్కిస్తున్న ఈ యాక్షన్ డ్రామా ప్రస్తుతం షూటింగ్ చివరి దశలో ఉన్నట్లు తెలుస్తోంది. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రంలో బాలీవుడ్, దక్షిణాది సినీ పరిశ్రమలకు చెందిన పలువురు ప్రముఖ నటీనటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా కియారా అద్వానీ, నయనతార, హ్యూమా ఖురేషి, తారా సుతారియా, రుక్మిణి వసంత్ వంటి స్టార్ హీరోయిన్లతో సినిమా క్యాస్టింగ్ ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే ఈ సినిమాపై అనేక రకాల ఊహాగానాలు వినిపిస్తున్న వేళ, తాజాగా హీరో యష్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తిని మరింత పెంచాయి. ఈ చిత్రంలో కియారా అద్వానీ, నయనతార పాత్రలకు సంబంధించి ఆయన ఒక ఆసక్తికరమైన హింట్ ఇచ్చారు. యష్ మాట్లాడుతూ, కియారా అద్వానీ, నయనతార ఇద్దరూ ఈ సినిమాలో నెగెటివ్ షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించనున్నారని సూచించారు. అయితే ఇవి సాధారణ విలన్ పాత్రలు కాకుండా, బలమైన వ్యక్తిత్వం కలిగిన 'బ్యాడ్యాస్ ఉమెన్ క్యారెక్టర్స్' అని పేర్కొన్నారు. స్క్రీన్‌పై వారి పాత్రలు ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగిస్తాయని, ప్రేక్షకులు ఇప్పటివరకు చూడని కోణంలో వారిని చూపించే ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. సాధారణంగా హీరోయిన్ల పాత్రలు ఎక్కువగా గ్లామర్ లేదా సపోర్టింగ్ పాత్రలకే పరిమితమవుతుంటాయి. కానీ 'టాక్సిక్'లో మాత్రం మహిళా పాత్రలకు కథలో కీలక ప్రాధాన్యత ఉంటుందని యష్ మాటల ద్వారా అర్థమవుతోంది. ముఖ్యంగా నయనతార, కియారా పాత్రలు కథను కొత్త మలుపులు తిప్పే అవకాశాలు ఉన్నాయని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది.

# 'బుమ్రా ఫుట్‌బాల్ ప్లేయర్' అంటూ రామ్ చరణ్ కామెంట్

## -క్షమాపణలతో వివాదానికి ముగింపు.



మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నటిస్తున్న భారీ యాక్షన్ డ్రామా 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ ప్రస్తుతం జోరుగా కొనసాగుతున్నాయి. దర్శకుడు బుచ్చిబాబు సానా తెరకెక్కిస్తున్న ఈ సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలో చిత్రబృందం దేశవ్యాప్తంగా ప్రమోషన్లను వేగవంతం చేసింది. ఇప్పటికే ముంబైలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నిర్వహించిన టీమ్, తాజాగా మధ్యప్రదేశ్‌లోని భోపాల్‌లో 'పెద్ది కి ఆవాజ్' పేరుతో భారీ లైవ్ కాన్సర్ట్ నిర్వహించింది. అయితే ఈ ఈవెంట్‌లో రామ్ చరణ్ చేసిన ఒక కామెంట్ ఇప్పుడు సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారి తీసింది. ఈ కార్యక్రమంలో నిర్వహించిన ప్రత్యేక ఇంటరాక్షన్ సెషన్‌లో హోస్ట్ అడిగిన ప్రశ్నలకు రామ్ చరణ్ సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా భారత స్టార్ క్రికెటర్ల పేర్లు చెబుతూ వారి గురించి ఒక్క మాటలో స్పందించాలని కోరగా, సచిన్ టెండూల్కర్, మహేంద్ర సింగ్ ధోని, రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్ల గురించి చరణ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.అయితే టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా పేరు వచ్చిన సమయంలో రామ్ చరణ్ పొరపాటు చేశారు. బుమ్రా గురించి మాట్లాడే క్రమంలో, "నేను బుమ్రాకు పెద్ద అభిమానిని. ఆయన ఫుట్‌బాల్ చాలా అద్భుతంగా ఆడతారు" అంటూ వ్యాఖ్యానించారు. ప్రపంచ క్రికెట్‌లో అత్యుత్తమ బౌలర్లలో ఒకరిగా గుర్తింపు పొందిన బుమ్రాను ఫుట్‌బాల్ ఆటగాడిగా పేర్కొనడం అక్కడున్న వారితో పాటు సోషల్ మీడియా వినియోగదారులను కూడా ఆశ్చర్యానికి గురిచేసింది. కార్యక్రమం మధ్యలో భోపాల్ అని చెప్పాల్సిన చోట పొరపాటున బీహార్ అని సంబోధించడం కూడా మరో చర్చకు కారణమైంది.

PRINTED ,PUBLISHED ,OWNED BY TEHELKA MEDIA NETWORK ,DIGITAL NEWS .Regd no:2019/28814, EDITOR :K.CHANDRA SHEKHAR, EXECUTIVE EDITOR :K.SRINIVAS RAO, G6 MES Colony, Alwal , Secunderabad -500010.e-mail:Tehelkamedianetworks@gmail.com